వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345



RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 84 విశాఖపట్నం, 06 జనవరి 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## నాడు-నేడుతో విద్యాలయాల్లో ఉన్నత ప్రమాణాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూల్స్ మరియు రెసిడెన్సియల్ కాలేజీలకు నూతన భవనాలతో పాటు అనేక మౌళిక వసతులు అందుబాటులోకి వచ్చాయని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. గురువారం ఉదయం ఆయన ప్రభుత్వ అతిథి గృహంలో విలేకురుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టళ్లు , ఎస్.సి కార్పొరేషన్, రెసిడెన్సియల్ పాఠశాలలు, కళాశాలల్లో విద్య, మధ్యాహ్న భోజనం, వసతి తదితర అంశాల గురించి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. విద్యాసంస్థల్లో నాడు-నేడు ద్వారా అనేక మౌలిక వసతులు, నూతన భవనాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. విద్యార్థులు ఆయా సదుపాయాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖను మరింత బలోపేతం చేయటానికి ప్రభుత్వం మరింత కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశ పెట్టి విద్యా వ్యవస్థలో దేశ చరిత్రలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంచి సంస్కరణలు తెచ్చి అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు.

అంతకు ముందు శ్రీకాకుళం జిల్లాకు చెందిన సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా

(మిగతా 2లో)

## డెయిరీ ఛైర్మన్ తులసీరావు అంత్యక్రియలలో పాల్గొన్న జగన్





**ఎలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం మధ్యాహ్నం ఎలమంచిలి వచ్చి విశాఖ డైరీ ఛైర్మన్ ఆడారి తులసి రావు పార్థివ దేహాన్ని దర్శించి నివాళు లర్పించారు. వారి భార్య కుమారుడు కుమార్తెలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముఖ్యమంత్రి మధ్యాహ్నం గం.12-25 ని.లకు హెలికాప్టర్లో ఎలమంచిలి కళాశాల మైదానం చేరుకున్నారు. ఆయనకు ఉప ముఖ్యమంత్రి పంచా యతీరాజ్ మంత్రి బూడీ ముత్యాల నాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ స్వాగతం పలికారు. అనంతరం ఆడారి తులసిరావు పార్థివదేహాన్ని దర్శించిన అనంతరం ముఖ్యమంత్రి హెలి పాడ్ దగ్గర ఇద్దరు బాధితులను కలుసుకున్నారు. వారి పరిస్థితిని చూసి చలించిన ముఖ్యమంత్రి వారికి సీఎం సహాయ నిధి నుండి లక్ష రూపాయల చొప్పున చెల్లించమని కలెక్టర్ ను ఆదేశించారు. అనంతరం ముఖ్యమంత్రి గం.12-55ని.లకు హెలి కాప్టర్లో బయలుదేరి విశాఖపట్నం అక్కడి నుం చి విజయవాడ వెళ్లేందుకు బయలుదేరారు.

**నిబద్ధత కలిగిన నాయకుడు తులసిరావు: అమర్నాథ్**

రాజకీయాలలో నిబద్ధత కలిగిన నాయకుడు ఆడారి తులసిరావు అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడి వాడ అమర్నాథ్ అన్నారు. హైదరా బాదులో బుధవారం మృతి చెందిన విశాఖ డెయిరి ఛైర్మన్ తులసిరావు మృత దేహాన్ని గురువారం ఎలమంచిలి తీసుకువచ్చారు. ఆయన మృతదేహం వద్ద ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో కలిసి అమర్నాథ్ నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పాడి రైతులకు ఆరాధ్య దైవంగా నిలిచిన ఆయన ఆంధ్ర కురియన్ గా పేరు తెచ్చుకున్నారని చెప్పారు. 35 సం వత్సరాలుగా డెయిరిని విజయవంతంగా నడుపుకొచ్చారని ఆయన అన్నారు. క్షీర విప్లవాన్ని దశదిశల వ్యాపింపచేసి, రైతు లను తులసిరావు తమ కుటుంబ సభ్యు లుగా చూసుకున్నారని అన్నారు. వారి కోసం ఒక ప్రత్యేక ఆసుపత్రి నిర్మిం చారం టే, రైతుల పట్ల ఆయనకున్న మమకారం అర్థమవుతుందని అమర్నాథ్ అన్నారు.

(మిగతా 2లో)



## 4 వేల కుటుంబాలకు ఊరటనిచ్చిన అత్యున్నత న్యాయస్థానం



ఉత్తరాఖండ్ లోని హల్ద్వానీ ప్రాంతంలోని ఓ రైల్వే స్థలాన్ని ఆక్రమించుకుని దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారిని అక్కడి నుంచి తొలగించేలా ఆక్రమణల తొలగింపు డ్రైవ్ చేపట్టాలంటూ హైకోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది. దీనిపై సుప్రీంకోర్టు ఇవాళ స్టే ఇచ్చింది. దీంతో అక్కడ నివాసముంటున్న 4 వేల కుటుంబాలకు భారీ ఊరట దక్కినట్లయింది.

ఉత్తరాఖండ్ లోని హల్ద్వానీ రైల్వేస్టేషన్ పక్కనే ఉన్న గౌలా నదిలో అక్రమ తవ్వకాలను సవాల్ చేస్తూ హైకోర్టులో ఓ ప్రజాప్రయోజన వాజ్యం దాఖలైంది. దీనిపై స్పందించిన హైకోర్టు.. సుమోటోగా ఆక్రమణల వ్యవహారాన్ని విచారించాలని నిర్ణయించింది. అనంతరం ఆక్రమణలపై రైల్వే అధికారుల్ని దర్యాప్తుకు ఆదేశించింది. 2017లో రాష్ట్ర ప్రభుత్వంతో కలిపి రైల్వే జరిపిన ఉమ్మడి సర్వే తర్వాత అక్కడ 4365 ఆక్రమణలు ఉన్నట్లు తేలింది. దీనిపై స్పందించిన హైకోర్టు.. డిసెంబర్ 20న అక్కడ 29 ఎకరాలను ఆక్రమించుకున్న 4 వేలకు పైగా కుటుంబాలను ఖాళీ చేయించాల్సిందేనని ఆదేశాలు ఇచ్చింది. దీంతో కలకలం రేగింది. వేల మంది నివాసముంటున్న ప్రాంతం కావడంతో ప్రభుత్వం కూడా ఇరుకునపడింది.

ఈ నేపథ్యంలో బాధితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. ఇవాళ ఉత్తరాఖండ్ హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చింది. రాత్రికి రాత్రే వేల కుటుంబాలను ఎలా ఖాళీ చేయిస్తారని ప్రశ్నించింది. ఇకపై అక్కడ ఎలాంటి అక్రమ కట్టడాలు రాకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 7కు

(మిగతా 2లో)

## ఏఐయూ సౌత్‌జోన్ వైస్‌చాన్సలర్ల సమావేశానికి ఏయూ ఆతిథ్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) సౌత్ జోన్ విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సమావేశానికి ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆతిథ్యం ఇవ్వనుంది. జనవరి 31, ఫిబ్రవరి 1వ తేదీలలో ఏయూ వేదికగా ఈ సమావేశాలు జరగనున్నాయి. గురువారం ఉదయం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో వైస్‌చాన్సలర్ల సమావేశ నిర్వహణపై ఏర్పాటు చేసిన వివిధ కమిటీలతో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమావేశమయ్యారు. జనవరి 31న ఉదయం బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుంది. అనంతరం ఏయూ కామర్స్ మేనేజ్‌మెంట్, పూర్వవిద్యార్థుల సంఘం సమావేశ మందిరం, ఐఐఎం స్మార్ట్ క్లాసరూమ్‌లలో సెషన్స్ జరుగుతాయి. సాయంత్రం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. సౌత్ ఇండియాలోని విశ్వవిద్యాలయాలకు చెందిన 150 మందికిపైగా ఉపకులపతులు ఈ సదస్సుకు పాల్గొంటారు. రెండు రోజుల పాటు వీరికి ఏయూ ఆతిథ్యం ఇస్తుంది. రెండు రోజుల సదస్సులో భాగంగా వీరు ' రీసెర్చ్ అండ్ ఎక్సలెన్స్ ఫర్ ట్రాన్స్‌ఫర్మేటివ్ హయ్యర్ ఎడ్యుకేషన్' అంశంపై ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. విభిన్న రంగాలకు చెందిన 20 మంది వరకు నిపుణులు, వక్తలు సదస్సులో పాల్గొంటారు. సదస్సులో ఏఐయూ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొంటారు.

కార్యక్రమ నిర్వహణపై వివిధ కమిటీలతో వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి సుదీర్ఘంగా

(మిగతా 2లో)

## నగర సుందరీకరణకు మొదటి ప్రాధాన్యత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సుందర విశాఖ నగరాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చి దిద్దడమే ప్రధాన కర్తవ్యమని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు తెలిపారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఫిషింగ్ హార్బర్ నుండి జోడుగుళ్ళపాలెం వరకు అదనపు కమిషనర్లు వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర సుందరీకరణకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని, రాబోయే రోజులలో నగరానికి పర్యాటకుల తాకిడి అధికంగా ఉండడంతో పాటు, అలాగే 2జి సదస్సులు, సమ్మిట్ లు నేషనల్ ఈవెంట్లు జరుగుతాయని, వీటిని దృష్టిలో ఉంచుకొని నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలని, ముఖ్యంగా బీచ్ రోడ్ లో పారిశుధ్యం, భూగర్భ డ్రైనేజి, పార్కుల అభివృద్ధి, రోడ్లు, కాలువలు, ఫుట్ పాత్ ల మరమ్మత్తులు, పెయింటింగ్ లు, ప్రజా మరుగుదొడ్ల శుభ్రత మొదలైన పనులు చేపట్టేందుకు

(మిగతా 2లో)

## ప్రధాని మోదీతో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల సమావేశం



భారత్ లో నాలుగు రోజుల పర్యటనకు విచ్చేసిన మైక్రోసాఫ్ట్ ఛైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల నేడు ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. డిజిటల్ ఇండియా లక్ష్యాన్ని సాధించేందుకు భారత కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని కొనియాడారు. వీరిద్దరి మధ్య భేటీలో డిజిటలైజేషన్ తో కూడిన సుస్థిర సమ్మిళిత ఆర్థికాభివృద్ధి, తదితర అంశాలు చర్చకు వచ్చాయి.

ఈ భేటీపై సత్య నాదెళ్ల ట్విట్టర్ లో స్పందించారు. "ఎంతో ఆలోచనాత్మక ధోరణితో ఈ సమావేశం సాగింది... థాంక్యూ నరేంద్ర మోదీ. డిజిటలీకరణ మద్దతుతో నిలకడతో కూడిన ఆర్థికాభివృద్ధి సాధించేందుకు భారత కేంద్రప్రభుత్వం అత్యంత శ్రద్ధ చూపుతుండడం స్ఫూర్తిదాయకం. ప్రపంచానికి దారిచూపేలా భారత్ డిజిటల్ ఇండియా విజన్ ను సాకారం చేసుకునేందుకు మైక్రోసాఫ్ట్ సాయపడుతుంది" అని వివరించారు.




## (మొదటి పేజీ తరువాయిలు)

### నాడు-నేడుతో విద్యాలయాల్లో ఉన్నత ప్రమాణాలు

సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి, శ్రీకాకుళం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటి డైరెక్టర్ గెడ్డమ్మ, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామారావు, రెసిడెన్సియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్, జిల్లా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

### డెయిరీ ఛైర్మన్ తులసీరావు అంత్యక్రియలలో పాల్గొన్న జగన్

అంతేకాకుండా రైతుల పిల్లల కోసం పాఠశాలలు ఏర్పాటు చేశారని, పలుచోట్ల కళ్యాణ మండపాలు నిర్మించారని, అలాగే చిన్న చిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులను కూడా నిర్మించి వ్యవసాయ రైతులకు కూడా ఎంతగానో సహాయ సహకారాలు అందించారని అమర్నాథ్ అన్నారు. సమాజ అభివృద్ధి కోసం ఇటువంటి అనేక కార్యక్రమాలు తులసిరావు చేపట్టారని ఆయన అన్నారు. తులసిరావు ఏ పార్టీలో ఉన్నా నిబద్ధతతో పని చేశారని, రాజకీయాలకతీతంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి రైతుల విశ్వాసాన్ని చురగొన్నారని అమర్నాథ్ చెప్పారు. ఎప్పుడైనా తులసిరావు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దగ్గరికి వెళ్ళినప్పుడు తన గురించి గురించి ఏమీ అడిగే వారు కాదని, రైతుల సంక్షేమానికి అవసరమైన కార్యక్రమాల గురించి మాత్రమే అడిగే వారిని అని చెప్పారు. తులసి రావు లేని లోటు తీర్చలేనిదని, ఆయన కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటున్నానని మంత్రి అమర్నాథ్ చెప్పారు.

### 4 వేల కుటుంబాలకు ఊరటనిచ్చిన అత్యున్నత న్యాయస్థానం

వాయిదా వేసింది. దీంతో సుప్రీంకోర్టు తీర్పుతో అక్కడ నివాసముంటున్న 4 వేలకు పైగా కుటుంబాలకు భారీ ఊరట దక్కింది. అలాగే ఉత్తరాఖండ్ సర్కార్ కూ ఊరట లభించినట్లయింది.

### ఏఐయూ సౌత్‌జోన్ వైస్‌చాన్సలర్ల సమావేశానికి ఏయూ ఆతిధ్యం

చర్చించి, దిశా నిర్దేశం చేసారు. ప్రతిష్టాత్మక కార్యక్రమనికి ఏయూ ఆతిథ్యం ఇస్తున్న నేపధ్యంలో ఏయూ ప్రతిష్టను జాతీయ స్థాయిలో ఇనుమడింపచేసే విధంగా కృషి జరగాలని సూచించారు. కార్యక్రమ వివరాలు, వేదికలు వంటివి సులభంగా తెలుసుకునే విధంగా క్యూఆర్ కోడ్ విధానంలో తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, సదస్సు నిర్వహణ సమన్వయకర్తలు ఆచార్య కె.రాంజీ, ఆచార్య బి.మోహన వెంకట రామ్, వివిధ కమిటీల చైర్మన్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### నగర సుందరీకరణకు మొదటి ప్రాధాన్యత

చర్యలు తీసుకోవలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొత్త జాలరిపేట మరుగుదొడ్ల ప్రాంతాలలో భవన నిర్మాణ వ్యర్థాలు ఎత్తించాలని, ఆ ప్రదేశంలో మొక్కలను పెంచేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, డిసిపి, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్, సహాయక ఇంజినీర్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకున్న రాజమౌళి.. ప్రపంచ వేదికపై భారతీయత చాటిన జక్కన్న



దర్శకధీరుడు రాజమౌళి ప్రతిష్మాత్మక అవార్డును అందుకున్నారు. ఉత్తమ దర్శకుడిగా న్యూయార్క్ ఫిల్మ్ క్రిటిక్స్ సర్కిల్ అవార్డును ఆయన సొంతం చేసుకున్నారు.ప్రపంచ చలన చిత్ర రంగంలో ప్రతిష్మాత్మకంగా భావించే న్యూయార్క్ ఫిల్మ్ క్రిటిక్స్ సర్కిల్ అవార్డును దర్శకధీరుడు రాజమౌళి అందుకున్నారు. న్యూయార్క్ వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా జక్కన్న పాల్గొని.. 'ఆర్ఆర్ఆర్' చిత్రానికిగానూ ఉత్తమ దర్శకుడిగా ఈ అవార్డును అందుకున్నారు. సినీ ప్రియులు, 'ఆర్ఆర్ఆర్' టీమ్‌కు ధన్యవాదాలు చెప్పారు. తన కుటుంబానికి ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు.



'ఆర్ఆర్ఆర్' చిత్రానికిగానూ ఉత్తమ దర్శకుడిగా ప్రతిష్మాత్మక అవార్డును సొంతం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ వేదికపై అందరి ముందు నిల్చొని మాట్లాడటం కాస్త కంగారుగా అనిపిస్తోంది. నా దృష్టిలో సినిమా అంటే ఓ దేవాలయం. చిన్నప్పుడు థియేటర్‌లో సినిమా చూడటానికి వెళ్లినప్పుడు పొందిన ఆనందం ఇప్పటికీ గుర్తుంది. నేను ఏ సినిమా తీసినా ప్రతి సీన్‌ను చిత్రీకరించే ముందు.. 'ఈ సీన్ థియేటర్‌లో ఎలా ఉంటుంది' అని ఒక ప్రేక్షకుడిగా ఊహించుకుంటా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులను ఆకట్టుకోవడం కోసం నేను సినిమాలు చేస్తుంటాను. కానీ, 'ఆర్ఆర్ఆర్'కు వచ్చేసరికి భారతీయులు ఎలాంటి ప్రేమను చూపించారో.. అదే అభిమానాన్ని, ఉత్సాహాన్ని విదేశాల్లోనూ చూశా. 'ఆర్ఆర్ఆర్'పై విదేశీయులు సైతం అమితమైన అభిమానం చూపించారు. న్యూయార్క్, చికాగోకు వెళ్లినప్పుడు థియేటర్లలో వాళ్ల ఆనందాన్ని ప్రత్యక్షంగా చూశా. ఇక చిత్రబృందం మొత్తం నా కుటుంబం అంటూ ప్రతి ఒక్కరూ సాధారణంగా చెబుతుంటారు. కానీ, నా విషయంలో అది కాస్త భిన్నం. ఎందుకంటే నా సినిమాల కోసం పనిచేసే ముఖ్యమైన వ్యక్తులందరూ నా సొంత కుటుంబసభ్యులే. నేను తెరకెక్కించే సినిమాలకు నా తండ్రి (విజయేంద్రప్రసాద్) కథ రాస్తుంటారు. పెద్ద అన్నయ్య (కీరవాణి) సంగీత దర్శకుడిగా, నా సతీమణి (రమ) కాస్ట్యూమ్ డిజైనర్‌గా, నా తనయుడు (కార్తికేయ), వదిన (వల్లి) లైన్ ప్రొడ్యూసర్లుగా, సోదరుడి కుమారుడు (కాలభైరవ) గాయకుడిగా, మరో సోదరుడు రచయితగా.. ఇలా వీళ్లంతా నన్ను ఎప్పుడూ ప్రోత్సహిస్తూనే ఉన్నారు. నన్ను అత్యున్నత స్థానంలో నిలపడం కోసం వారు కష్టపడుతున్నారు. నేను ఎలాంటి విజయాలు అందుకున్నా నా కుటుంబానికి ఎప్పటికీ రుణపడి ఉంటా. అలాగే, 'ఆర్ఆర్ఆర్' టీమ్, నా హీరోలు ఎన్.టి.రామారావు, రామ్‌చరణ్‌కు ధన్యవాదాలు" అని జక్కన్న వివరించారు. ఈ వేడుకలో పాల్గొనేందుకు రాజమౌళి సంప్రదాయ దుస్తుల్లో హాజరయ్యారు. భారతీయ చాటేలా ధోతీ-కుర్తా ధరించారు. ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.


## నిబంధనలను ఉల్లంఘించిన వాహనాలపై 13771 కేసులు




కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): 2022 వ సంవత్సరంలో రహదారి భద్రత నిబందనల ను ఉల్లంఘించిన 13771 వాహనాలపై జిల్లాలో కేసులు నమోదు చేయడం జరిగింది. వీటిలో అత్యధికంగా హెల్మెట్ ధరించని వాహనదారులపై 7991 జేసులు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన వారిపై 1716 కేసులు, వాహనాన్ని అధికవేగంతో నడిపిన వారి పై 1659 కేసులు, సరుకు రవాణా చేయు వాహనాలులో అధిక లోడుతో నడిపిన వాహనం పై 987 కేసులు, సీట్ బెల్టు ధరించకుండా వాహనం నడిపిన వారి పై 183 రేసులు, పాసెంజర్ వాహనాల్లో ఓవర్ లోడ్ పై వాహనాలు నడిపిన వారిపై 202 కసులు మరియు సంద కేసులు జిల్లాలో, తనిఖీ అధికారులు నమోదు చేయడం జరిగింది.

రహదారి భద్రత నిబంధన ఉల్లంఘన పై తనిఖీలు నిర్వహించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. వాహదారులందరూ రహదారి భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించి 2003వ సంవత్సరంలో ప్రమాదరహిత సంవత్సరముగా జరుపుకోవాలని రవాణా మరియు పోలీస్ సహకారం అందించాలని తెలియజేయడమైనది.

## పింఛను దారుల కళ్ళల్లో చూస్తుంటే ముందే సంక్రాంతి పండుగ వచ్చినట్లు ఉంది



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మండలంలో కొత్త పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రతీ లబ్ధిదారునీ యొక్క ఆత్మ గౌరవం పెంచేలా, అర్హులు అందరికీ పించనుగా 1వ తేదీనే పింఛను అందజేస్తూ అవ్వాతాతలకు అండగా నిలుస్తున్న ఏకైక వైసీపీ ప్రభుత్వంవై సి పి.పెద్దబొండపల్లి లో కొత్త పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు మండలం పరిధిలో నూతనంగా మంజూరు అయిన 456 పింఛన్లను ఎమ్మెల్యే అలజంగి జోగారావు గారి చేతుల మీదుగా పెద్దబొండపల్లిగ్రామంలోలబ్ధిదారులకుఅందజేశారు.పెద్దబొండ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం భవనాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజల సమక్షంలో ఘనంగా ప్రారంభించి గ్రామానికి అంకితం చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిఆనాడు ప్రజాసంకల్పయాత్రలో ఏదైతే మాటి ఇచ్చారో ఇచ్చిన మాట ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయడమే కాకుండా ప్రతి ఏడాది పింఛను పెంచుకుంటూ పోతూ 3000 రూపాయలు అందచేస్తామని చెప్పిన మాట ప్రకారం ఈనెల జనవరి 1వ తేదీ నుంచి 2,500 నుంచి 2,750 రూపాయలుకు పెంచడమే కాకుండా కొత్తగా అర్హత సాధించిన వారికి కూడా ఈనెల నుంచి పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పార్వతీపురం మండలం పరిధిలో 456 పింఛన్లు మంజూరు కాగా వాటిని ఈరోజు పెద్దబొండపల్లి గ్రామంలో లబ్ధిదారులు అందరికీ పంపిణీ చేయు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు లబ్ధిదారులకు తెలియచేశారు.ఇచ్చిన మాట ప్రకారం అవ్వా తాతలకు, అక్కా చెల్లెళ్లకు అండగా ఉంటాను అని చెప్పడమే కాకుండా అర్హులు అయిన వారికి పింఛను మంజూరు చేయడంలో ఏటువంటి మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా పార్టీలకు, రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా కేవలం అర్హతనే ప్రామాణికంగా తీసుకుని అర్హులు అందరికీ పింఛను మంజూరు చేసి నెల నెలా ఒకటవ తేదీన సూర్యుడు ఉదయించక ముందే వాలంటీర్లు లబ్ధిదారుల తలుపు తట్టి మరీ పింఛను అందజేయడం జరుగుతుంది అని ఈ విసయంలో లబ్ధిదారుల యొక్క ఆత్మ గౌరవం పెంచేలా వారికి ఆసరాగా నిలవడమే తమ ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం అని ఎమ్మెల్యే తెలిపారు.ఇదే పింఛను గత టిడిపి ప్రభుత్వంలో పొందాలి అంటే రోజుల తరబడి వేచి చూసేవాళ్ళు అని, కొత్త పింఛన్లు కావాలంటే జన్మ భూమి కమిటీల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతూ, లంచాలు ముట్టచెప్పిన సరే అర్హులకు పింఛను వస్తాదనే నమ్మకం లేదు అని అటువంటి పరిస్థితులు నుంచి నేటి మన ప్రభుత్వంలో లబ్ధి దారులు వారి గడప దాటకుండానే వాలంటీర్లు నేరుగా వారి ఇంటికి వెళ్లి అర్హత ఉంటే చాలు వారి పేరున సచివాలయంలో ధరకాస్తు పెట్టీ వారికి ఉన్న అర్హతను బట్టి కొత్త పింఛన్లు ఎంత మందికి అయినా సరే ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుంది అని తెలిపారు. మన మండలంలోనే ఇప్పటికే 10 వేళ పై చిలుకు పింఛను దారులు ఉండగా ఈనెలలో మళ్లీ కొత్తగా 456 పింఛన్లు మంజూరు కావడం గొప్ప విషయం అని కాబట్టి ప్రతీ ఒక్కరూ తప్పక సీఎం వైయస్ జగన్ ని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని అందుకు మీరంతా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాధ రావు, ఏఎంసి చైర్ పర్సన్ ఏం బాగ్యశ్రీ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, ఎంపిడిఓ అకీబ్ జావేద్, గ్రామ సర్పంచ్ సవరాపు తవుడమ్మ, పిఎసియేస్ చైర్మన్లు బి దామోదర రావు, తెర్లి రామస్వామి, చుట్టు ప్రక్కల గ్రామాల సర్పంచ్లు తీళ్ల కృష్ణారావు, జక్కు ప్రవీణ్ కుమార్, జీ శంకర్రావు, వంగపండు త్రినాథ నాయుడు, బి శ్రీరంజన్, వై వెంకటరమన, ఎస్ శ్రీరాములు నాయుడు, పైల సూరిబాబు, పండు, జీ సతీష్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు బడే రామారావు, బి రవి కుమార్, ఎగిరెడ్డి రమణమూర్తి, వైసీపీ సీనియర్ నాయకులు కే సత్యనారాయణ, బలగ నాగేశ్వరరావు, బి కృష్ణమూర్తి, వి గురురాజు, తీళ్ల శివున్నాయుడు, మజ్జి శేఖర్, ఏం విశ్వనాధం, బి రామకృష్ణ, వై ప్రతాప్, సవరాపు రాజారావు, చందాన శివాజీ, అల్లం వెంకట్రావు, టి రవికుమార్, పెంఢ రమణ, ఇట్లా సూర్యనారాయణ, బి త్రినాథ, వై శ్రీరాములు నాయుడు, వై కృష్ణ స్కూల్ కమిటీ చైర్మన్ పప్పల శ్రీనివాసరావు, ఏ రామకృష్ణ, ఉదయాన సంకుంతలమ్మ, ఎక్స్ సర్పంచ్ మహాపాత్రు రాజులమ్మ, గణేష్, సన్యాసి నాయుడు, లచ్చయ్య, ఎస్ సూరయ్య, మండల అధికారులు పిఆర్ డిఈ రత్నాకర్, ఏఈ చంద్రమౌళి, ఇతర అధికారులు, స్టేట్ డైరెక్టర్లు అల్లం ప్రమీలారాణి, బి సింహాచలం, వై ప్రవీణ్ కుమార్, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జి. ఓ నెంబర్ 1 రద్దు చేయాలనీ కోరిన జనసేన పీఏసీ సభ్యులు



కాకినాడ, (విశాఖ సమాచారమ్): కేడి నెంబర్ వన్ ప్రవేశపెట్టిన జీవో నెంబర్ వన్ ను రద్దు చేయాలని జనసేన ఈ జిఓ ను పరిగణనలోకి తీసుకోవడం లేదని జనసేన పీఏసీ సభ్యుడు పంతం నానాజీ ఆధ్వర్యంలో జనసైనికులు కాకినాడ రూరల్ గుడారి గుంటలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈనెల 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించే యువశక్తి కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేవలం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర పర్యటనకు సంబంధించి వారాహి వాహనాన్నీ రోడ్ ఎక్కకుండా చేయడంలో భాగంగానే బ్రిటిష్ కాలంనాటి 1861 పోలీస్ యాక్ట్ ను అమలు చేస్తూ తీసుకొచ్చిన జీవో ఈ కుట్రలో భాగమే అన్నారు. వారాహిను ఎవరూ అడ్డుకోలేరు అని నానాజీ అన్నారు. జగన్ ప్రభుత్వంలో నిర్వీర్యమైన యువత భవిష్యత్తుకు నూతన వెలుగులు ప్రకాశం పంజేసేందుకు స్వామి వివేకానంద స్ఫూర్తి తో జనసేనని పవన్ కళ్యాణ్ యువశక్తి కార్యక్రమాన్ని ఆవిష్కరించనున్నారని తెలిపారు.

మంత్రి పినిపే విశ్వరూప్ వైసిపి కి కార్యకర్తల అవసరం లేదని వాలంటీర్లు ఉంటే చాలు అని అన్నారు ఇప్పటికైనా వైసిపి కార్యకర్తలు బుద్ధి తెచ్చుకుని ఆ పార్టీ నుండి బయటకు రావాలి అని పంతం నానాజీ అన్నారు. యువశక్తి కార్యక్రమం అడ్డుకోవడానికి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా ఫలితం ఉండదని కేడి నెంబర్ వన్ వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన జీవో ఒకటిని జనసేన పార్టీ పరిగణలోకి తీసుకోవడం లేదని ఆయన తెలిపారు. యువశక్తి కార్యక్రమం నిర్వాహకు సంబం ధించి కాకినాడ రూరల్ నుండి అధిక సంఖ్యలో శ్రీకా కుళం జిల్లా రణస్థలం చేరేందుకు జనసైనికులు సంసి ద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు ఈ సందర్భంగా యువశక్తి పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్, కరప మండలం అధ్యక్షలు,నియోజకవర్గం నాయకులు,జిల్లా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇతర నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇసుకపల్లికి నగర మేయర్ ఘన నివాళి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ధైర్యమే శ్వాసగా జీవన ప్రస్థానం చేసి కేబుల్ రంగంలో రారాజుగా నిలిచిన శ్రీదేవి కేబుల్ వ్యవస్థాపకులు ఇసుకపల్లి రామకృష్ణరాజు అని నగర మేయర్ తెలిపారు. గురువారం ఆమె రామకృష్ణ రాజు మరణించి తొమ్మిది రోజుల వర్ధంతి సందర్భంగా మురళి నగర్ లోని ఆయన స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఆటుపోట్లు ఎన్ని ఎదురైనా ధైర్యమే శ్వాసగా జీవన ప్రస్తావన చేసిన సామాన్యుడు రామకృష్ణ రాజు అని తెలుగు రాష్ట్రాలలో శ్రీదేవి ఛానల్ ను అత్యధిక సాంకేతికతో డిజిటల్ ప్రసారాలు ఇంటర్నెట్ సేవలు అందించిన వ్యక్తిని , నిబద్ధత నిజాయితీ ఇచ్చిన మాటకు కట్టుబడే నైజం అన్యాయాన్ని ఎదిరించే దీరత్వం ఆయన సొంతమని. కేబుల్ రంగ చరిత్రలో నూతన అధ్యాయానికి తెర లేపి సామాన్య మధ్యతరగతి ప్రజలకు అతి తక్కువ ధరకే వినోదాన్ని అందించిన ఉత్తముడు అని, ఆయన లేని లోటు కేబుల్ రంగంలో స్పష్టంగా కనబడుతుందని మేయర్ తెలిపారు.

### పంచాంగం

శుక్రవారం 06-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
పుష్య మాసం

తిథి : శు. పూర్ణిమ తె. 03.18
నక్షత్రం : ఆరుద్ర రా. 11.34
వర్జ్యం : ఉ. 06.24 ల 08.14 వ



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

### 'నాకు క్యాన్సర్ అని అమ్మానాన్నలకు చెప్పొద్దు ప్లీజ్'.. కన్నీళ్లు పెట్టిస్తున్న 6 ఏళ్ల చిన్నారి కథ

ఆరేళ్ల వయసులో క్యాన్సర్ సోకిన ఓ చిన్నారి.. ఆ విషయం తన తల్లిదండ్రులకు చెప్పొద్దని డాక్టర్‌ను వేడుకున్నాడు. హైదరాబాద్‌కు చెందిన ఓ న్యూరాలజిస్ట్ చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

"డాక్టర్.. నాకు క్యాన్సర్ వచ్చింది. చివరి దశలో ఉన్నా. ఎంతో కాలం బతకను. ఈ విషయం అమ్మానాన్నలకు చెప్పొద్దు ప్లీజ్. వారు తట్టుకోలేరు".. ఓ ఆరేళ్ల చిన్నారి వైద్యుడితో అన్న మాటలివి. క్యాన్సర్ సోకిందనగానే పెద్దవాళ్లే భయపడిపోతారు.. అలాంటిది ఓ పసి హృదయం తట్టుకోగలదా..? కానీ, ఆ చిన్నారి భయపడలేదు. ధైర్యంగా పోరాడాలనుకున్నాడు. కానీ, తనపైనే ఆశలు పెట్టుకున్న తన అమ్మానాన్నల గురించి బాధపడ్డాడు. అందుకే వారికి విషయం తెలియొద్దని ఇలా డాక్టర్‌ను బతిమాలాడు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ న్యూరాలజిస్ట్ డా.సుధీర్ కుమార్ ట్విటర్‌లో షేర్ చేసిన ఈ చిన్నారి కథ.. కన్నీళ్లు పెట్టిస్తోంది.

"ఒక రోజు ఓపీ చూస్తుండగా.. ఓ యువ దంపతులు నా దగ్గరకు వచ్చారు. వాళ్ల ఆరేళ్ల అబ్బాయి మను బయట ఉన్నాడు. అతడికి క్యాన్సర్ అని, కానీ ఆ విషయం అతడితో చెప్పొద్దని వారు నన్ను కోరారు. 'తనను చూడండి. చికిత్స గురించి సూచనలు చేయండి. కానీ వ్యాధి గురించి మాత్రం చెప్పకండి' అని అభ్యర్థించారు. నేను సరే అన్నాను. ఆ తర్వాత వీల్ ఛెయిర్‌లో మనును తీసుకొచ్చారు. అతడి పెదాలపై చిరునవ్వు. ఎంతో ఆత్మవిశ్వాసంతో, తెలివైనవాడిలా కన్పించాడు. అతని మెడికల్ రిపోర్టులు పరిశీలించిన తర్వాత తెలిసిందేంటంటే.. ఆ చిన్నారికి మెదడు క్యాన్సర్ నాలుగో దశలో ఉంది. దీనివల్ల అతడి కుడి చేయి, కాలు పక్షవాతానికి గురయ్యాయి. కొంతసేపు చికిత్స గురించి మాట్లాడిన తర్వాత మను తన అమ్మానాన్నలను బయటకువెళ్లమని కోరాడు"

"వారు వెళ్లిపోయిన తర్వాత మను నాతో మాట్లాడుతూ.. 'డాక్టర్ నేను ఈ వ్యాధి గురించి ఐపాడ్‌లో తెలుసుకున్నా. నాకు తెలుసు నేను ఆరు నెలల కంటే ఎక్కువ రోజులు బతకనని. కానీ, ఈ విషయం మా అమ్మానాన్నలకు చెప్పలేదు. చెబితే వారు తట్టుకోలేరు. ప్లీజ్ మీరు కూడా చెప్పొద్దు' అన్నాడు. అది వినగానే నాకు కొంతసేపు నోట మాటరాలేదు. ఆ తర్వాత ఎలాగో సర్దుకుని.. జాగ్రత్తగా ఉండమని చెప్పా. ఆ తర్వాత మనును బయటకు వెళ్లిపొమ్మని చెప్పి.. నేను అతని అమ్మానాన్నలతో మాట్లాడా. మను నాకు చెప్పిందంతా చెప్పి.. ఇదంతా మీకు తెలియనట్లే ఉండాలని కోరా. ఎందుకంటే.. ఇలాంటి సున్నితమైన విషయాలు కుటుంబానికి తెలియాలి. అప్పుడే చివరి రోజుల్లో అయినా వారిని సంతోషంగా ఉంచగలుగుతారు. ఆ తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టుకుని భారమైన హృదయంతో వెళ్లిపోయారు".

"కొన్ని రోజుల తర్వాత ఈ విషయం నేను మర్చిపోయా. అలా 9 నెలల తర్వాత ఆ దంపతులు నన్ను చూడటానికి వచ్చారు. నేను వారిని గుర్తుపట్టి మను గురించి అడిగా. నెల క్రితమే మను వారిని వదిలి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడని చెప్పారు. ఈ 8 నెలలు అతడిని ఎంతో ఆనందంగా చూసుకున్నామన్నారు" అని ఆ డాక్టర్ వివరించారు.

ఈ ట్విటర్ థ్రెడ్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఆ చిన్నారి ధైర్యాన్ని, తల్లిదండ్రుల మీద అతడికున్న ప్రేమను పలువురు మెచ్చుకుంటూ, అతని ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నారు.

## ఆంధ్ర వర్సిటీ దూర విద్య పరీక్షల్లో మాస్ కాపీయింగ్

శ్రీకాకుళం జిల్లా టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన.. ఆంధ్ర వర్సిటీ దూర విద్య పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరిగింది. విద్యార్థులు పుస్తకాలు, మొబైల్స్ ముందు పెట్టుకొని మరీ చూచిరాత రాసినట్టుగా.. జవాబు పత్రాలు నింపారు. ఇందుకు ఇన్విజిలేటర్లు, కోఆర్డినేటర్లు కూడా సహకరించారు.

## సంక్రాంతికి కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

సంక్రాంతి సీజన్ వచ్చిందంటే చాలు... ఏపీ కోస్తా జిల్లాల్లో కోడిపందాల జోరు మొదలవుతుంది. ముఖ్యంగా, ఉభయగోదావరి, ఏలూరు, కాకినాడ జిల్లాల్లో నిర్వహించే కోడిపందాల్లో కోట్ల రూపాయలు చేతులు మారతాయి! కోడిపందాలను ప్రభుత్వాలు ఎప్పుడూ అనుమతించకపోయినా, సంక్రాంతి పండుగ రోజుల్లో ఎక్కడో ఒక చోట పందాలు నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలో, సంక్రాంతి సందర్భంగా ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కోడిపందాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ రవిప్రకాశ్ పేర్కొన్నారు.

కోడిపందాలకు వేదికలు సిద్ధంచేసేవారు, కోడిపందాలకు స్థలాలు ఇచ్చేవారు, కోడికత్తుల తయారీదారులు, పేకాట నిర్వహణదారులను గుర్తించామని, గత 15 రోజుల వ్యవధిలో 1,361 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని ఎస్పీ వివరించారు. పందాల పేరుతో జంతువులను, కోళ్లను హింసించడం నేరమని, ప్రజలు సహకరించాలని కోరారు.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 06-01-2023


## అదృష్టం.. దురదృష్టం.. కోపం.. శాంతం..

ఒక రైతు ఒక గుర్రాన్ని పెంచుతుండే
ఒక రోజు అది అడవిలోకి పారిపోయింది
వెంటనే పక్కింటి వ్యక్తి వచ్చి
అయ్యో నువ్వెంత దురదృష్టవంతుడివి
నీ ఒక్క గుర్రము నిన్నొదిలి పోయింది అన్నాడు
అందుకు ఆ రైతు అవును అని చెప్పి శాంతంగా వెళ్ళిపోయాడు
మరుసటిరోజు వెళ్లిన తన గుర్రం అడవిలోని మూడు గుర్రాలను వెంట పెట్టుకుని వచ్చాయి
పక్కింటాయన వచ్చాడు
నువ్వెంత అదృష్టవంతుడివోయ్ ఒక్కటి పోయింది అనుకుంటే నాలుగుగా తిరిగివచ్చాయి
అందుకు కూడా రైతు అవును అని చెప్పి వచ్చేసాడు
రైతు కొడుకు గుర్రంతో ఆడుకుంటాను అని చెప్పి గుర్రం పైనుండి పడి చేతులు విరగ్గొట్టుకున్నాడు
ఇక వెంటనే వచ్చేసాడండి పక్కింటాయన
ఏంటయ్యా నీకు ఇన్ని సమస్యలు
ఒకటిపోతే ఒకటి నువ్వెంత దురదృష్టవంతుడివి
నీ కొడుక్కి ఇలా అయ్యింది అని అన్నాడు
అప్పుడు కూడా ఆ రైతు అవును అని చెప్పాడు
మరుసటి రోజూ రాజుగారి సైనికులు అక్కడ ఉన్న యువకులను బలవంతంగా యుద్ధానికి లాక్కుపోయారు
రైతు కొడుకు చెయ్యి విరగడంతో వదిలేసారు
పక్కింటాయన కొడుకుని పట్టుకుపోయారు
పక్కింటాయన వచ్చాడు
నువ్వు చాలా అదృష్టవంతుడివయ్య నీకొడుకు నీదగ్గరే ఉన్నాడు
నా కొడుకుని సైనికులు పట్టుకుపోయారు
నేను దురదృష్టవంతుడిని అని అన్నాడు
అప్పుడు కూడా రైతు అవును అని వెళ్ళిపోయాడు
మనిషి జీవితంలో హెచ్చుతగ్గులు తప్పవు. కష్టానికి క్రుంగిపోకూడదు
సుఖానికి పొంగిపోకూడదు
ఎప్పుడూ ఒకేలా ఉండడం నేర్చుకోవాలి
శాంతంగా ఉండాలని మనం ప్రయత్నిస్తుంటే మనల్ని కోప్పడేలా ఎదుటి వారు ప్రయత్నిస్తూనే ఉంటారు
అందుకు విరుద్ధంగా నవ్వుతూ దాటవేయండి వారి మాటలను వినిపించుకోకుండ....

## తప్పిపోయిన మూగ బాలుని తల్లిదండ్రులకు అప్పగించిన కాకినాడ 3వ పట్టణ పోలీసులు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** గురువారం ఉదయం 11 గంటల సమయం లో 10 సం.లు వయస్సు కల్గిన, మానసిక పరిస్థితి సరిగ్గా లేని, మాటలు రాని మూగ బాలుడు, సాంబమూర్తి నగర్, కాకినాడలోని తమ ఇంటి నుండి తప్పిపోయినాడు.

బాలుని తండ్రి ఇచ్చిన సమాచారం మేరకు, 3వ పట్టణ శాంతి & భద్రతల పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్, బాలుని తండ్రి వద్ద నుండి బాలుని ఫొటో తీసుకుని, మహిళ పోలీస్, ఇతర వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రచారం చేసి మరియు వారి సిబ్బందితో కలిసి కాకినాడ పట్టణంలో ప్రత్యేక టీంలు, మహిళా పోలీసుల సహకారంతో వెతకగా, బాలుని ఆచూకీ కాకినాడ కోకిల రెస్టారెంట్ సమీపంలో గుర్తించి, పిల్లవాని తల్లి దండ్రులకు అప్పిగించడం జరిగింది.

సమాచారం అందుకున్న గంటలోపే తమ బాలుని గుర్తించి తమకు అప్పగించినందుకు బాలుని తండ్రి కాకినాడ జిల్లా ఎస్పీ గారికి, త్రీ టౌన్ పోలీసులకి కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

తప్పిపోయిన మూగ బాలుని గంట వ్యవధిలోనే గుర్తించి తల్లితండ్రులకు అప్పగించినందుకు త్రీటౌన్ సిఐ శ్రీనివాస్ ను, మహిళ పోలీసులను జిల్లా ఎస్పీ ఎం. రవీంద్రనాథ్ బాబు, ఐపీఎస్, అదనపు ఎస్పీ శ్రీ పి.శ్రీనివాస్, కాకినాడ డిఎస్పి పి.మురళి కృష్ణారెడ్డి అభినందించారు.

## 18 ఏళ్ల వరకు లెక్కలు చదవాల్సిందే



**లండన్:** ద్రవ్యోల్బణం, వైద్య సేవల్లో సంక్షోభం, జీతాలు పెంచాలని సిబ్బంది సమ్మె దిగడం వంటి పలు సమస్యలు బ్రిటన్ అధికార కన్జర్వేటివ్ పార్టీని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో కొత్త సంవత్సరంలో ఆ దేశ ప్రధాని రిషి సునాక్ మొదటి ప్రసంగం చేయనున్నారు. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపడానికే ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఆ ప్రసంగానికి సంబంధించిన కొన్ని వివరాలు బయటకువచ్చాయి.

'ఇది నా అనుభవపూర్వకంగా గ్రహించాను. జీవితంలో నేను పొందిన ప్రతి అవకాశం విద్య వల్లనే లభించింది. అందుకు నేను అదృష్టంగా భావిస్తున్నాను. ప్రతి చిన్నారికి అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే ఉద్దేశంతోనే నేను రాజకీయాల్లోకి వచ్చాను. సరైన ప్రణాళికతో దీనిని అందించాలనుకుంటున్నాను. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యావ్యవస్థలతో మనం పోటీ పడలేకపోవడానికి నాకు కారణం కనిపించడం లేదు. ప్రస్తుతం 16 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సులో ఉన్న సగం మంది యువత గణితాన్ని పాఠ్యాంశంగా ఎంచుకోవడం లేదు. మన పిల్లలకు ఇంతకుముందుతో పోలిస్తే.. భవిష్యత్తులో ఉద్యోగాలకు అనలిటికల్ నైపుణ్యాల అవసరం తప్పనిసరి. ఆ నైపుణ్యాలు లేకుండా వారిని బయటకు పంపించడం వారిని నిరాశపరచడమే అవుతుంది' అని మెరుగైన బ్రిటన్‌ను తీర్చిదిద్దడంపై సునాక్ దృష్టిపెట్టారని తెలుస్తోంది. 18 ఏళ్ల వయస్సులో ఉన్న విద్యార్థులు గణితాన్ని ఎంచుకోవాల్సి ఉంటుందని చెప్పారు.అలాగే దేశం పట్ల గర్వంగా ఉండాలని, ద్రవ్యోల్బణం, ఇంధన బిల్స్, వైద్య సేవల సంక్షోభం గురించి ఆందోళన చెందవద్దని చెప్పారు. అక్రమ వలసల సమస్యకు పరిష్కారం ఉపకరిస్తుందన్నారు.

గత కొద్దికాలంగా కన్జర్వేటివ్ పార్టీ అనేక వివాదాలతో సతమతమవుతోంది. నెలల వ్యవధిలో ముగ్గురు ప్రధానులు మారడంతో ప్రజల్లో ఆ పార్టీపై వ్యతిరేకత మొదలైంది. దేశంలో ప్రస్తుత ఆర్థిక, ఇంధన సమస్యలు కూడా దీనికి తోడయ్యాయి.

## అమెజాన్‌లో 18,000 ఉద్యోగాల కోత

**వాషింగ్టన్:** కొత్త సంవత్సరంలోనూ ఉద్యోగాల కోత కొనసాగుతోంది. తాజాగా 18,000 మంది ఉద్యోగుల్ని తొలగించనున్నట్లు ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ప్రకటించింది. అస్థిర ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలోనే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వస్తోందని వివరించింది. ఈ మేరకు కంపెనీ సీఈఓ ఆండీ జస్సీ ఉద్యోగులకు బుధవారం ఓ లేఖ రాశారు.

నవంబరులోనే ఉద్యోగాల కోతపై అమెజాన్ ప్రకటన చేసింది. అప్పుడే కొంతమందికి ఉద్వాసన పలికింది. ఈ తొలగింపు ప్రక్రియ కొన్ని నెలల పాటు కొనసాగుతుందని పేర్కొంది. అన్ని విభాగాల్లో లోతైన సమీక్ష జరిపి పునర్వ్యవస్థీకరణ అవసరమైన చోట ఉద్యోగుల తొలగింపు ఉంటుందని వెల్లడించింది. నవంబరులోనే ప్రకటించినప్పటికీ.. కొంతమందిని ఇప్పటి వరకు తొలగించలేదు. వారిని కూడా తాజా 18,000 ఉద్యోగాల తొలగింపు ప్రక్రియలో చేర్చినట్లు జస్సీ తన ప్రకటనలో పేర్కొన్నారు.

తమ నిర్ణయం వల్ల ప్రభావితమయ్యే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారనే విషయం తమకు తెలుసని జస్సీ అన్నారు. అయినప్పటికీ.. తప్పని పరిస్థితుల్లోనే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. కరోనా సంక్షోభ సమయంలో ఈ-కామర్స్ వ్యాపారం భారీగా పుంజుకున్న విషయం తెలిసిందే. గిరాకీకి అనుగుణంగా కంపెనీ పెద్దఎత్తున ఉద్యోగుల్ని నియమించుకుంది. ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొని వ్యాపారం నెమ్మదించడంతో వ్యయ నియంత్రణ చర్యలను చేపట్టింది. అందులో భాగంగానే ఉద్యోగులను తొలగించాల్సి వస్తోందని అమెజాన్ స్పష్టం చేసింది.

ఉద్వాసనకు గురయ్యే వారికి తమ సహకారం ఉంటుందని జస్సీ తెలిపారు. ప్రత్యేక ప్యాకేజీలతో పాటు, ఆరోగ్య బీమా ప్రయోజనాలు, కొత్త ఉద్యోగాల వేటలో సాయం చేస్తామని ప్రకటించారు. ఐరోపాలోనూ తొలగింపులు తప్పవని తెలిపారు. జనవరి 18న ఉద్యోగులకు సమాచారం అందిస్తామని పేర్కొన్నారు. వాస్తవానికి ఈ నిర్ణయాన్ని ఉద్యోగులకు తెలియజేసిన తర్వాత ప్రకటించాలనుకున్నామని తెలిపారు. కానీ, కంపెనీలో ఒకరు ఈ సమాచారాన్ని ముందే బయటకు వెల్లడించడంతో.. అధికారిక ప్రకటన చేస్తేనే బాగుంటుందని భావించామన్నారు.

2020 ప్రారంభం నుంచి 2022 ఆరంభం వరకు ప్రపంచవ్యాప్తంగా అమెజాన్ తమ సిబ్బందిని దాదాపు రెండింతలకు పెంచుకుంది. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకుంది. సెప్టెంబరు చివరి నాటికి కంపెనీలో ప్రపంచవ్యాప్తంగా 15.4 లక్షల మంది పనిచేస్తున్నారు. పండగలు, ఆఫర్ సీజన్‌లలో వచ్చే అనూహ్య గిరాకీకి అనుగుణంగా అమెజాన్ అదనంగా మరింత మందిని నియమించుకుంటుంది.

సేల్స్‌ఫోర్స్‌లో 8,000 మంది..

బిజినెస్ సాఫ్ట్‌వేర్ సంస్థ సేల్స్‌ఫోర్స్ సైతం 8,000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. ఇది ఈ కంపెనీ మొత్తం సిబ్బందిలో 10 శాతానికి సమానం. కంపెనీ చరిత్రలో ఇదే అతిపెద్ద తొలగింపు ప్రక్రియ. ఉద్వాసనకు గురైన ఉద్యోగులకు ఐదు నెలల వేతనంతో పాటు ఆరోగ్య బీమా, కొత్త ఉపాధి ఏర్పాటుకు సహకారం అందిస్తామని కంపెనీ ప్రకటించింది.

కరోనా సంక్షోభంలో వచ్చిన అనూహ్య గిరాకీ నేపథ్యంలో పెద్ద ఎత్తున ఉద్యోగుల్ని నియమించుకోవాల్సి వచ్చిందని సేల్స్‌ఫోర్స్ తెలిపింది. తాజా తొలగింపులకు తానే పూర్తి బాధ్యత వహిస్తున్నానని కంపెనీ సీఈఓ మార్క్ బెనియాఫ్ తెలిపారు. 2020 జనవరిలో సేల్స్‌ఫోర్స్ 49,000 మంది కొత్త వారిని నియమించుకుంది. కరోనా ముందుతో పోలిస్తే ఇప్పటికీ ఉద్యోగుల సంఖ్య 50 శాతం అదనంగా ఉందని కంపెనీ వర్గాలు తెలిపాయి.

## సైబర్ నేరగాడికి చిక్కిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

**హైదరాబాద్:** వేశ్య కోసం ఆన్‌లైన్‌లో వెతికిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సైబర్ నేరగాడి చేతిలో పడి రూ.1.97 లక్షలు పోగొట్టుకున్నాడు. చందానగర్‌లో నివాసం ఉండే ఐటీ ఉద్యోగి డిసెంబరు చివరివారంలో ఆన్‌లైన్‌లో కాల్‌గర్ల్ కోసం(ఎస్కార్ట్ సర్వీస్) వెతికాడు. ఓ వెబ్‌సైట్లో కనిపించిన లింకు క్లిక్ చేయగానే వాట్సాప్ నంబరు దొరికింది. పటేల్ చార్మి పేరుతో పరిచయం చేసుకున్న వ్యక్తి వాట్సాప్ ద్వారా కొందరు అమ్మాయిల చిత్రాలు పంపాడు. బుకింగ్ కోసం రూ.510, తరువాత రూ.5,500, అనంతరం సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.7,800.. ఇలా వేర్వేరు కారణాలు చెబుతూ రూ.1.97 లక్షలు కాజేశాడు. చివరకు మోసపోయినట్లు తెలుసుకున్న బాధితుడు సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## హై రిస్క్ గర్భిణీల వివరాలు నమోదు చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** హై రిస్క్ గర్భిణీల వివరాలు నమోదు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు ఆదేశించారు. జిల్లా ఆసుపత్రి సమావేశ భవనంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో ఆశా నోడల్ అధికారులకు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు .ఈ సంద్భంగా డా. జగన్నాథరావు పి.హెచ్.సి హెల్త్ ప్రోగ్రామ్ ల ప్రగతి నివేదికల వారీగా సమీక్షించి పురోగతి దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. హై రిస్క్ గర్భిణీల ఆరోగ్య తనిఖీలు వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయాలని, ప్రసవ సమయానికి వారం రోజుల ముందుగానే సంబంధిత రిఫరల్ కేంద్రంలో చేరే విధంగా చూడాలని, అదేవిధంగా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా కల్పించబడిన అన్ని వైద్య సేవలు ఆ పరిధిలో ఉండే ప్రజలకు పూర్తి స్థాయిలో వినియోగపడాలని ఆయన అన్నారు. చిన్న పిల్లల టీకా కార్యక్రమంలో నూతనంగా చేర్చిన ఎఫ్ ఐపివి మూడవ డోసు అర్హులైన పిల్లలందరికీ పూర్తి చేయాలని ఆయన సూచించారు. గర్భిణీ, శిశు ఆరోగ్య సందేశాలను ఫోన్ వాయిస్ ద్వారా అందజేసే కిల్కార్ గురించి గర్భిణి , బాలింతలందరికీ అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. యుక్త వయస్సు వివాహాల పై తద్వారా ప్రబావితమయ్యే శారీరక , మానసిక ఆరోగ్య సమస్యలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా రక్త హీనత నివారణ పై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. సి డి, ఎన్ సి డి పై విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు , డిప్యూటీ డి ఎమ్ హెచ్ ఒ డాక్టర్ వినోద్ కుమార్ , ప్రోగ్రాం అదికారులు డాక్టర్ విజయ్ మోహన్ , డాక్టర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్కార్ జాబితాలో ఎన్టీఆర్



ఈ ఏడాది ఆస్కార్ అవార్డుల వేదికపై 'ఆర్‌ఆర్‌ఆర్' సత్తా చాటే అవకాశం ఉందని ప్రముఖ హాలీవుడ్ మ్యాగజైన్ జోస్యం చెప్పింది. ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడు కేటగిరీల్లో ఈ సినిమా నామినేట్ అయ్యే అవకాశం ఉందని చెప్పింది.

'ఆర్‌ఆర్‌ఆర్' ఎంట్రీతో ఈ ఏడాది సినీ ప్రియుల అందరి కళ్లు ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవంపైనే ఉన్నాయి. 'ఉత్తమ నటుడి'గా ఎవరు విజయం సాధిస్తారా? అని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ హాలీవుడ్ మ్యాగజైన్ 'వెరైటీ' ఓ ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఉత్తమ నటుడి జాబితాలో ఎన్టీఆర్ పేరు, ఉత్తమ దర్శకుడిగా రాజమౌళి 'ఆస్కార్'కు నామినేట్ అయ్యే అవకాశం ఉందని ఈ మ్యాగజైన్ జోస్యం చెప్పింది. విల్ స్మిత్, హ్యూ జాక్‌మన్ వంటి హాలీవుడ్ స్టార్స్ పేర్లతో ఉన్న ఈ జాబితాలో ఎన్టీఆర్ చోటు దక్కించుకోవడం పట్ల తారక్ అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్‌కు ఆస్కార్ వచ్చే అవకాశం ఉందని గతంలోనూ ఈ పత్రిక ఓ కథనాన్ని ప్రచురించిన విషయం తెలిసిందే.

ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు రాబట్టిన 'ఆర్‌ఆర్‌ఆర్'కు అంతటా విశేష ఆదరణ లభించింది. సినీ ప్రియుల నుంచి వస్తోన్న ప్రేమాభిమానాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది జరగనున్న అకాడమీ అవార్డుల్లో పోటీ పడేందుకు జనరల్ కేటగిరీలో 'ఆర్‌ఆర్‌ఆర్' టీమ్ దరఖాస్తు చేసుకుంది. ఈ చిత్రం నుంచి నాటునాటు పాట ఆస్కార్ ఉత్తమ ఒరిజనల్ సాంగ్ విభాగం షార్ట్‌లిస్ట్‌లోచోటు దక్కించుకుంది. షార్ట్‌లిస్ట్‌లో ఎంపికైన చిత్రాలకు జనవరి 12 నుంచి 17 వరకూ అకాడమీ బృందం ఓటింగ్ నిర్వహించనుంది. ఆ ఓటింగ్‌ను ఆధారంగా చేసుకుని జనవరి 24న ఆస్కార్ నామినేషన్‌లో నిలిచిన చిత్రాలను ప్రకటిస్తారు. అనంతరం మార్చి 12న విజేతలకు ఆస్కార్ అవార్డులు అందించనున్నారు.




# రైలు నుండి జారీ పడి యువకుడు మృతి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రైలు నుండి జారిపడి యువకుడు మృతి చెందిన సంఘటన జరిగింది. పార్వతీపురం గవర్నమెంట్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. క్రిష్ణా జిల్లా ముసునూరు మండలం అక్కిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన తుమ్మలపల్లి రాంబాబు (25) మరికొంతమందితో కలసి కొమరాడ మండలం చినఖేర్జల గ్రామంలో పొలంలో కంచె వేయడానికి పనికి వచ్చి ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో బుధవారం ఉదయం రాయగడ నుండి వస్తున్న బొకారో ఎక్స్ ప్రెస్ రైలు జనరల్ బోగీలో రద్దీ ఎక్కువగా ఉండడంతో రైలు బోగీ మెట్ల దగ్గరగా నిలబడి ప్రయానిస్తుండంగా మరిపివలస గ్రామం రైల్వే గేటు వద్ద ప్రమాదవశాత్తు జారి పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పార్వతీపురం గవర్నమెంట్ రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పార్వతీపురం జిల్లా ఆసుపత్రి మార్చ్యురీకి తరలించారు. విజయనగరం రైల్వే ఎస్ఐ రవివర్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రైతుల పేరున భూమి రిజిస్ట్రేషన్ చేయించే విధంగా చర్యలు చేపట్టాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (కెఎస్ఈజెడ్) భూములకు సంబంధించి సర్వేను వేగవంతం చేసి రైతుల పేరున భూమిని రిజిస్ట్రేషన్ చేయించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టరు ఎస్. ఇలక్కియ, ఇతర రెవెన్యూ, ప్రైవేట్ సంస్థల ప్రతినిధులతో కలిసి కెఎస్ఈజెడ్ భూములు సర్వే, రిజిస్ట్రేషన్ ఇతర అంశాలపై ప్రైవేట్ సంస్థల ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఎస్ఈజెడ్ భూములకు సంబంధించి భూముల సర్వే, రిజిస్ట్రేషన్ పనులను పూర్తిచేసి రైతులకు అప్పగించే పనులు వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా యూ.కొత్తపల్లి మండలాలకు సంబంధించి భూమి డి-నోటిపై చేయడం జరిగిందని యూ. కొత్తపల్లి, తొండంగి మండలాల్లో ఇప్పటి వరకు 384 ఎకరాల్లో సర్వే, రిజిస్ట్రేషన్ పనులు పూర్తిచేసి రైతులకు భూమి అప్పగించడం జరిగిందన్నారు.

అదేవిధంగా రైతులకు ఇచ్చే ప్రత్యామ్నాయ భూమికి సంబంధించి 283 ఎకరాల్లో రిజిస్ట్రేషన్ పనులు పూర్తి చేసినట్లు కలెక్టరు తెలిపారు. ఇంకా మిగిలిన భూములకు సంబంధించి సర్వే, రిజిస్ట్రేషన్ పనులను ముమ్మరంగా చేపట్టి రైతులకు భూమిని అప్పగించే విధంగా చూడాలన్నారు. ఇందుకు కెఎస్ఈజెడ్, రెవెన్యూ, సర్వే, రోడ్లు, భవనాలు, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు బీవీ రమణ, జె.సీతారామారావుబీ అరబిందో గ్రూప్ ప్రతినిధులు సీఆర్ఎం నాయుడు, వి.దుర్గాప్రసాద్, ఎం.శ్రీనివాసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎ పి టి ఎఫ్ మాజీ అధ్యక్షులు మార్పు బాల కృష్ణమ్మ వర్ధంతి. (జనవరి 6)



ఉద్యమ నాయకులు మార్పు బాల కృష్ణమ్మ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షులు. ఈయన జూన్ 13, 1930 శ్రీకాకుళం జిల్లా మందస మండలం భిన్నల మధనాపురం లో జన్మించారు. ఈయన తండ్రి పద్మనాభం. ఈయన తండ్రి నుండి కమ్యూనిస్ట్ రాజకీయాలను వంట పట్టించుకున్న. మరణించే నాటికి వరకు అదే రాజకీయ ఒరవడిలో రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమంలో ఇతర ప్రజా సంఘాలలో కలిసి పనిచేశారు. మార్పు బాల కృష్ణమ్మ కు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మార్పు బాల కృష్ణమ్మ విద్యార్థి దశ నుండే ప్రగతి భావాలను కలిగి ఉండేవారు. ఉపాధ్యాయ శిక్షణ అనంతరం ఎయిడెడ్ పాఠశాలలో టీచర్ గా చేరి ఉపాధ్యాయ ఉద్యమంలో చేరారు. తర్వాత ఆయన ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడుగా అవతరించారు. ప్రాధమికొపాద్యాయ ఫెడరేషన్ ను 1960 లో ప్రారంభించి మిలిటెంట్ పోరాటాలను నడిపించారు. ఉపాధ్యాయ ఉద్యమంలో ధర్నా వంటి కొత్త పోరాట రూపాలను ప్రవేశ పెట్టి విజయం సాధించారు. మార్పు బాల కృష్ణమ్మ 1969 జూన్ లో గుడివాడ లో జరిగిన ఏపిటీఎఫ్ సభల్లో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1970 లో పార్వతీపురం కుట్ర కేసులో అరెస్ట్ అయ్యారు. రెండున్నర సంవత్సరాల పాటు సోంపేట, విశాఖపట్నం, రాజమండ్రి తదితర జైలు లలో ఉండి తర్వాత నిర్దోషిగా విడుదల య్యారు. 1974 నుండి 1985 వరకు ఉత్తర సర్కార్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి శాసన మండలి సభ్యులుగా కొనసాగారు. శాసన మండలి ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కు నాయకుడిగా ఉండి శాసన మండలి ని ఉపాధ్యాయ ఉద్యమ వేదికగా మార్చగలిగారు. 1987 లో ఏపిటీఎఫ్ ను పునర్వ్యవస్థీకరించిన తర్వాత 2008 వరకు ప్రధాన కార్యదర్శిగా ను కొనసాగారు. ఉపాధ్యాయ ఉద్యమ కర్తగా అనేక విజయాలు సాధించారు. ఈయన జనవరి 6, 2013 న హైదరాబాద్ లోని ఒక ప్రవేట్ ఆసుపత్రిలో మరణించారు.

డా. జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ట 9490833108.

# జి-20 సదస్సు ఏర్పాట్లపై సమీక్ష: కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మార్చి 28,29 తేదీలలో విశాఖ వేదికగా జరుగనున్న ప్రతిష్టాత్మక జి -20 సదస్సుకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. జి -20 సదస్సు ఏర్పాట్లు , నిర్వహణపై జీవీఎంసీ , రెవెన్యూ , టూరిజం , వీఎంఆర్డీఏ సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం వేదికగా మార్చి 28,29 తేదీలలో జరుగు ప్రతిష్టాత్మక జి-20 సదస్సుకు 20 దేశాల నుండి అతిధులు రానున్నారని , వారికి అన్ని ఏర్పాట్లు ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సదస్సు జరుగు వేదిక వద్ద ఏర్పాట్లు , అతిధులకు కల్పించు సదుపాయాలపై చర్చించారు . స్థానికత ప్రతిబంబించేలా సాంస్కృతిక కార్యక్రమ ఏర్పాట్లు చేయాలన్నారు . సమావేశాల అనంతరం అతిధులు విశాఖ లో వివిధ పర్యాటక ప్రదేశాలు సందర్శిస్తారని , ప్రతిచోటా మన సంస్కృతి కనిపించేలా చూడాలని అన్నారు . పట్టణంలో అన్ని కూడళ్లు , రోడ్లు , పర్యాటక ప్రాంతాలు పరుశుభ్రతతో సుందరంగా తీర్చిదిద్దాలని జీవీఎంసీ కమీషనర్ కు సూచించారు . ప్రధాన పర్యాటక ప్రాంతాలు ఆర్కే బీచ్ , రుషికొండ ,యారాడ బీచ్ , ఎర్రదిబ్బలు ,తొట్లకొండ , కైలాసగిరి , జూపార్క్ తదితర చోట్ల పూర్తి స్వచ్ఛతతో ప్లాస్టిక్ ఫ్రీ గా రూపొందించాలన్నారు . కార్యక్రమం జరుగు రోజులలో లైటింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు . కార్యక్రమానికి విచ్చేయు అతిధులకు వసతి , రవాణా తదితర ఏర్పాట్లపై చర్చించి ఆదేశాలు జారీ చేసారు . విశాఖపట్నం పేరు ప్రఖ్యాతలు ఇనుమడించేలా ప్రత్యేక కార్యాచరణ తయారు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు , డిఆర్ఓ శ్రీనివాస్ మూర్తి , టూరిజం, రెవెన్యూ , వీఎంఆర్డీఏ , రోడ్లు , భవనాలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పక్కాగా జరగాలి



**విజయనగరం:** ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమంలో ఒక్క ఓటు కూడా నమోదు, తొలగింపు జరగని పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించాలని, సవరణ ప్రక్రియను పటిష్ఠంగా నిర్వహించాలని ఓటర్ల జాబితా పరిశీలకులు అహ్మద్ బాబు ఇ.ఆర్.ఓ.లు, ఏ.ఈ.ఆర్.ఓ.లను ఆదేశించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులతో సమీక్ష జరిపి కొత్తగా ఒక్క ఓటరు కూడా నమోదు కాకపోవడానికి, ఒక్క ఓటు కూడా తొలగింపు చేపట్టక పోవడానికి కారణాలు తెలుసుకోవాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి అప్పగించిన బాధ్యతలను సీరియస్ గా తీసుకోవాలని బి.ఎల్.ఓ.లుగా నియమితులైన సచివాలయం సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. సాధారణ, ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై ఆయన బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ.లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

సంక్రాంతి పండుగ సందర్భంలో కూడా గ్రామాల్లో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్లకు ఫొటో గుర్తింపు కార్డులు జారీ, ఓటర్లు, జనాభా నిష్పత్తి తదితర అంశాలపై పరిశీలకులు ఏ.బాబు సమీక్షించారు. పనితీరు సరిగా లేని బీఎల్వోలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ క్రమంలో కలెక్టర్ స్పందిస్తూ సున్నా పురోగతి సాధించిన బీఎల్వోలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని బదులిచ్చారు. పరిశీలకులు బాబు మాట్లాడుతూ ఓట నమోదు, సవరణ ప్రక్రియకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని చెప్పారు. అందరూ సమన్వయంతో పని చేయాలని జాబితాల రూపకల్పనలో తప్పులు దొర్లకుండా చూసుకోవాలని పేర్కొన్నారు.

# ఐటీ సంస్థ నిర్వాహకుడిని బురిడీ కొట్టించి రూ. 28 లక్షలు స్వాహా..!




హైదరాబాద్ లో కేటుగాళ్లు ఐటీ సంస్థల నిర్వాహకులను చాలా ఈజీగా బురిడీ కొట్టిస్తున్నారు. ఓవైపు సైబర్ మాయగాళ్లు.. మరోవైపు మాయమాటలు చెప్పే కేటుగాళ్లు ఐటీ సంస్థల నిర్వాహకులు.. ఉద్యోగులను టార్గెట్ చేస్తుండటంతో ఇటీవలి కాలంలో బాధితుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతుంది. పోలీసులు ఇటువంటి వారిపై చర్యలు తీసుకుంటున్నా ఎక్కడో ఒకచోట తరుచూ వెలుగు చూస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

తాజాగా ఓ యువకుడు తన తండ్రి అనంతపురం వైసీపీలో ఎమ్మెల్సీ అని.. తాను వైఎస్ఆర్ తెలంగాణ పార్టీకి కాబోయే హైదరాబాద్ నగర అధ్యక్షుడినని నమ్మించి ఓ ఐటీ సంస్థ నిర్వాహకుడి నుంచి ఏకంగా రూ. 28 లక్షలు స్వాహా చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఆ యువకుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే..

అమీర్ పేటలో జీపీఎస్ ఇన్ఫోటెక్ అనే సంస్థను 28ఏళ్ల యువకుడు నడిపిస్తున్నాడు. అతనికి గతేడాది జూలైలో ఓ వ్యక్తి పరిచయం అయ్యారు. అతడి వయస్సు సుమారు 30 ఏళ్లు. కాగా ఆ వ్యక్తి తన తండ్రి అనంతపురంలో వైసీపీ నుంచి ఎమ్మెల్సీగా ఉన్నారని.. తాను సైతం వైస్ఆర్టీపీ హైదరాబాద్ నగర పార్టీకి కాబోయే అధ్యక్షుడినని జీపీఎస్ ఇన్ఫోటెక్ నిర్వాహకుడితో పరిచయం పెంచుకున్నాడు.

తనకు జీపీఎస్ ఇన్ఫోటెక్ ఆఫీసులో కొంత భాగాన్ని అద్దెకివ్వాలని కోరగా నిర్వాహకుడు అంగీకరించాడు. ఈ మేరకు 40వేల అడ్వాన్స్ నెలకు 15వేల అద్దెతో కార్యాలయంలో కొంత భాగాన్ని అతడికి అద్దెకు ఇచ్చాడు. వీరిద్దరి సుమారు ఒకే వయస్సు కావడంతో వీరిద్దరి మధ్య స్నేహం పెరిగింది. ఇదే అదునుగా భావించిన అద్దెకు ఉన్న వ్యక్తి ఐటీ నిర్వాహకుడి నుంచి 86వేల అప్పుగా తీసుకున్నాడు. మరోసారి తన తండ్రి పేరు చెప్పి తనకు ఏపీ.. తెలంగాణలో భారీగా ఆస్తులు ఉన్నాయని నమ్మబలికించాడు.

ఈ క్రమంలోనే విడతల వారీగా ఐటీ నిర్వాహకుడి నుంచి 26 లక్షల 95వేలు అప్పు గా తీసుకున్నాడు. అయితే ఈ డబ్బును ఎంతకీ తిరిగి చెల్లించకపోవడంతో అనుమానంతో ఆ వ్యక్తి గురించి ఆరా తీశాడు. దీంతో ఆ వ్యక్తి అమీర్ పేటలోని అంకమ్మ బస్తీలో నివాసం ఉంటాడని తెలుసుకున్నాడు. అతడి కుటుంబం సైతం ఇదే తరహా మోసాలకు పాల్పడుతుందని తెలుసుకొని విస్తుపోయాడు.

ఆ తర్వాత షాక్ నుంచి తేరుకొని ఎస్సార్ నగర్ పోలీసులకు ఆ వ్యక్తిపై ఫిర్యాదు చేశాడు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మరీ ఐటీ నిర్వాహకుడి డబ్బులను పోలీసులు ఏమాత్రం రికవరీ చేస్తారనేది మాత్రం వేచి చూడాల్సిందే..!

# కేసీఆర్‌పై విష్ణుకుమార్ రాజు సంచలన వ్యాఖ్యలు



బీఆర్ ఎస్ అధినేత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్పై బీజేపీ సీనియర్ నాయకుడు ఏపీ నేత విష్ణుకుమా ర్ రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాపులను పనిగట్టుకుని జనసేన అధినేత పవన్కు దూరం చేసేందు కు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని అన్నారు. దీనిలో సీఎం జగన్ పాత్ర కూడా ఉందని.. ఇద్దరూ కలిసి పవన్ ను రాజకీయంగా బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్యానించారు.

ఏపీలో కాపులను విడదీసేందుకే.. కేసీఆర్.. తోట చంద్రశేఖర్కు ఏపీలో బీఆర్ ఎస్ పగ్గాలు అప్పగించారని విష్ణుకుమార్ రాజు వ్యాఖ్యానించారు. అయితే.. ఇది సాగదని అన్నారు.అసలు ఏపీకి శత్రువు అంటూ.. ఎవరైనా ఉంటే అది కేసీఆరేనని వ్యాఖ్యానించారు.

ఉమ్మడి రాష్ట్రాన్ని విడదీసింది ఆయనేనని చెప్పారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీ ప్రజలను ఏవిధంగా తిట్టి పోశారో ఎవరూ మరిచిపోలేదని కూడా వ్యాఖ్యానించారు.

ఏపీలో జగన్తో కలిసి..కేసీఆర్ కాపులపై కుట్రలు పన్నుతున్నారని విష్ణు వ్యాఖ్యానించారు. పవన్ను కంట్రోల్ చేయడం జగన్ వల్లే కాదు కేసీఆర్ వల్ల ఇంకేమవుతుందని ఆయన అన్నారు. కేసీఆర్ కారణంగానే ఆంధ్రప్రదేశ్కు ఇలాంటి దుస్థితి వచ్చిందని.. ఆయన తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా ఏపీపై విద్వేషం కక్కారని రాజు ఆరోపించారు.

బీజేపీ-పవన్ కళ్యాణ్-టీడీపీ కలిసి పోటీ చేస్తారని.. వస్తున్న వార్తల నేపథ్యంలో ఈ అనుకూల వాతావరణాన్ని చెడగొట్టేందుకు కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

జాతీయ పార్టీగా ఎదగాలని భావిస్తున్న బీఆర్ఎస్ ఏపీలో మాత్రం జగన్ పార్టీతో కలిసి కుమ్మక్కు రాజకీయాలు చేస్తూ పవన్ అవకాశాలు పోగొట్టే ప్రయత్నాలు చేస్తోందన్నది విష్ణు ఆరోపణల ప్రధాన ఉద్దేశం. మరి దీనిపై తెలంగాణలో ఎలాంటి రియాక్షన్ వస్తుందో చూడాలి.

## డెలివరీ చేసి.. కడుపులో టవల్ వదిలేశాడు

వైద్యుడి నిర్లక్ష్యం ఓ మహిళ ప్రాణాల మీదకు తెచ్చింది. ప్రసవ వేదనతో ఆసుపత్రికెళితే ఆపరేషన్ చేసి కడుపులోనే టవల్ ఉంచేశారు అక్కడి సిబ్బంది. ఈ దారుణమైన ఘటన యూపీలో చోటుచేసుకుంది.

లఖ్‌నవూ: పురిటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చిన ఓ గర్భిణికి ఆపరేషన్ చేశాడో వైద్యుడు. బిడ్డను బయటకు తీసి కడుపులో టవల్ వదిలేశాడు. విషయం తెలియని ఆ మహిళ కడుపునొప్పితో బాధపడింది. భరించలేక మరో ఆసుపత్రికెళితే అక్కడ ఈ వైద్యుడి నిర్వాకం బయటపడింది. ఈ షాకింగ్ ఘటన ఉత్తరప్రదేశ్ లో చోటుచేసుకుంది. అమ్రోహా ప్రాంతానికి చెందిన నజ్రానా అనే మహిళ కొద్ది రోజుల క్రితం ప్రసవ వేదనతో స్థానిక సైఫీ నర్సింగ్ హోంలో చేరింది. అక్కడ వైద్యుడు మత్లూబ్, ఆయన సిబ్బంది ఆమెకు డెలివరీ చేశారు. అయితే సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా టవల్‌ను ఆమె పొట్టలోనే ఉంచి కుట్లేశారు. ఆపరేషన్ తర్వాత నజ్రానా కడుపునొప్పి ఎక్కువగా ఉందని చెప్పింది. కానీ, ఆ డాక్టర్.. బయట చలి ఎక్కువగా ఉండటం వల్ల అలా జరిగిందని చెప్పి మరో ఐదు రోజులు ఆసుపత్రిలోనే పరిశీలనలో ఉంచాడు.

ఇంటికి వచ్చాక కూడా ఆమె ఆరోగ్యం మెరుగు పడలేదు. దీంతో ఆమె భర్త మరో ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా అసలు విషయం బయట పడింది. ఆ తర్వాత వైద్యులు ఆమెకు మరో ఆపరేషన్ చేసి టవల్‌ను బయటకు తీశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. దీనిపై చీఫ్ మెడికల్ ఆఫీసర్ రాజీవ్ సింఘాల్ స్పందించారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా.. మత్లూబ్ నిర్వహిస్తున్న ఆ ఆసుపత్రికి ఎలాంటి అనుమతులు లేవని సమాచారం.

# గడపగడపకు మనప్రభుత్వం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 163వ రోజున, 52వ సచివాలయం పరిధిలో గురువారం నాడు పార్వతీపురం మండలం, డీకే పట్నం సచివాలయం కొత్త లిడికివలస గిరిజన గ్రామంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో చేపట్టి గడప గడపకు వెళ్లి గిరిజన ప్రజలను కలుసుకుని వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకుని సమస్యలు ఏమైనా అంటే వాటిని అక్కడికక్కడే పరిష్కరించడంలో పాటు పెద్ద సమస్యలు అయితే అధికారులచే నమోదు చేయించి వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారికి ఆదేశించడంతో పాటు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగింది. అందరికీ మేలు చేస్తున్న సీఎం వైయస్ జగన్ని మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలని కోరుతూ మీరంతా వచ్చే 2024 ఎన్నికల్లో దీవించాలి అని పిలుపు ఇచ్చారు. గిరిజనలు అంతా గడప గడపనా ఎమ్మెల్యే ని ఆప్యాయంగా ఆహ్వానించి ఎమ్మెల్యే ని, సీఎం వైఎస్ జగన్ గారిని మనసారా దీవించి ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, గురు రాజు, సూరయ్య, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయాలకు చీరలు పంపిణీ



**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** శ్రీ పడాల పెదపుల్లారెడ్డి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, పందలపాక నందు మిడ్ డే మీల్ ఆయాలుగా పనిచేస్తున్న ముగ్గురికి, పాఠశాల శుభ్రం చేసే ఆయాలు ముగ్గరికి మొత్తం ఆరుగురు మహిళలకు హిందీ టీచర్ కీరం సీతారత్నం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్వి సోమిరెడ్డి చేతుల మీదుగా చీరలు బహూకరించినట్లు స్టాఫ్ సెక్రటరీ కె. వి. కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చీరలు స్వీకరించిన ఆయాలు హిందీ టీచరు సీతారత్నం కు కృతజ్ఞతలు తెలిపారు.

# భర్త ఉద్యోగం తనకు కావాలని చంపేసిన భార్య



**చుంచుపల్లి:** తాగివచ్చి నిత్యం వేధిస్తున్నాడంటూ.. భర్తను ఓ మహిళ హతమార్చింది. అయితే జారిపడి తలకు గాయమైందని అంతకుముందు కథ అల్లింది. పోలీసుల విచారణలో అసలు విషయం వెల్లడైంది. వేధింపులు తప్పడంతో పాటు, కారుణ్య నియామకం కింద భర్త ఉద్యోగం తనకు దక్కుతుందన్న ఆలోచనతో హత్య చేసినట్లు అంగీకరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన ఈ ఘటన వివరాలను చుంచుపల్లి ఎస్సై కె.సుమన్ బుధవారం వెల్లడించారు. ఇక్కడి గాంధీకాలనీకి చెందిన కొమ్మరబోయిన శ్రీనివాస్(50) కొత్తగూడెం కలెక్టరేట్‌లో అటెండర్‌గా పనిచేస్తున్నారు. గత నెల 29న అర్ధరాత్రి ఆయన వంటింట్లో జారిపడ్డాడని, తలకు తీవ్ర గాయమైందని భార్య సీతామహాలక్ష్మి (43) మర్నాడు ఉదయం కొత్తగూడెంలోని జిల్లా ఆసుపత్రిలో చేర్పించింది. కొద్దిగంటల చికిత్స అనంతరం ఆయన మృతి చెందాడు. తండ్రి మృతిపై అనుమానం ఉన్నట్లు కుమారుడు సాయికుమార్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. భర్తను ఆసుపత్రిలో చేర్పించిన తర్వాత కనిపించకుండా పోయిన సీతామహాలక్ష్మిపై నిఘా పెట్టారు. మంగళవారం రాత్రి హైదరాబాద్ వెళ్లేందుకు ఆమె కొత్తగూడెం రైల్వేస్టేషన్‌కు రాగా అదుపులోకి తీసుకుని విచారించారు. "ఆ రోజు నా భర్త తాగిన మైకంలో ఇంటికొచ్చాడు. నిద్రలోకి జారుకున్నాక కర్రతో తలపై కొట్టా. వంటగదిలోకి తీసుకెళ్లి పడుకోబెట్టా." అని నిందితురాలు అంగీకరించినట్లు ఎస్సై తెలిపారు.

# ఫ్యాప్టో శ్రీకాకుళం జిల్లా కమిటీ ఎన్నిక




శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య - ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శ్రీకాకుళం జిల్లా కమిటీ కార్యవర్గ ఎన్నిక మండల వీధిలోని ప్రధానోపాధ్యాయుల సంఘ కార్యాలయంలో ఏకగ్రీవంగా జరిగింది. ఫ్యాప్టో శ్రీకాకుళం జిల్లా చైర్మన్ గా ఏపీటీఎఫ్ 257 జిల్లా శాఖ అధ్యక్షులు మజ్జి మదన్ మోహన్, సెక్రటరీ జనరల్ గా డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొమ్ము అప్పలరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫ్యాప్టో శ్రీకాకుళం జిల్లా కమిటీ కో చైర్మన్లుగా బి టి ఏ అధ్యక్షులు పేకేటి రామారావు, ఎస్సీ ఎస్టీ టీఎఫ్ ప్రధాన కార్యదర్శి కొప్పల డేనియల్, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ గా యుటిఎఫ్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు, ఎస్టియు ప్రధాన కార్యదర్శి ఎస్వి రమణమూర్తి, ఏపీటీఎఫ్ 1938 ప్రధాన కార్యదర్శి టెంక చలపతిరావు, కోశాధికారిగా ఆప్టా నుండి ఎస్ గోవిందరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఐక్య ఉద్యమాల ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని, ఉపాధ్యాయుల ఉద్యోగుల సంక్షేమ నిమిత్తం బలమైన ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు. ఫ్యాప్టో చైర్మన్గా ఎన్నికైన మజ్జి మదన్ మోహన్ మాట్లాడుతూ బాధ్యతాయుతమైన ఐక్య పోరాటాలు నిర్మించేందుకు సభ్య సంఘాలను కలిసి రావాలని, ఐక్య పోరాటాలు మాత్రమే విజయాలు సాధించగలరని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్మోహన్, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్, యూటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, ఎస్సీ ఎస్టీ టిఎఫ్ ప్రధాన కార్యదర్శి కొప్పల డేనియల్, ఏపీటీఎఫ్ 1938 ప్రధాన కార్యదర్శి టెంక చలపతిరావు, బి టి ఏ అధ్యక్షులు పేకేటి రామారావు, ప్రధాన కార్యదర్శి పి ప్రతాప్ కుమార్, ఎస్టియు అధ్యక్షులు పి తమ్మి నాయుడు, మరియు రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ రామారావు, ఏపీ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు పి దాలి నాయుడు, డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పేడాడ కృష్ణారావు, ఆప్టా జిల్లా అధ్యక్షులు ఎస్ గోవిందరాజు , ఏపీటీఫ్ నుండి దాసరి రామ్మోహనరావు, చావలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రతీ గిరిజన గ్రామానికి మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): గిరిపుత్రుల గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేస్తున్న నిస్పక్షపాత ప్రభుత్వం మనది ఎమ్మెల్యేఅలజంగి జోగారావు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 162వ రోజున, 52వ సచివాలయం పరిధిలో బుధవారం నాడు పార్వతీపురం మండలం, డీకే పట్నం సచివాలయం ఆడారు పంచాయతీ పరిధిలో గల దిగువ ఆడారు, గేది గుమ్మిడి వలస, సామడవలస కొత్తాడ గిరిజన గ్రామాలలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో గడప గడపకు వెళ్లి గిరిజన ప్రజలను కలుసుకుని వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకుని సమస్యలు ఏమైనా అంటే వాటిని అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటుగ వెంటనే పరిష్కారం కానీ సమస్యలు అయితే అధికారులచే నమోదు చేయించి వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారికి ఆదేశించడంతో పాటు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగింది. అందరికీ మేలు చేస్తున్న సీఎం వైయస్ జగన్ ని మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలని కోరుతూ మీరంతా వచ్చే 2024 ఎన్నికల్లో దీవించాలి అని కోరడం జరిగింది. గిరిజనలు అంతా గడప గడపనా ఎమ్మెల్యే గారిని ఆప్యాయంగా ఆహ్వానించి ఎమ్మెల్యే ని, సీఎం వైఎస్ జగన్ ని మనసారా దీవించి ఆశీర్వదించడం జరిగినది.


ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాధ రావు, ఏఎంసి చైర్ పర్సన్ ఏం బాగ్యశ్రీ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, ఎంపిడిఓ అకీబ్ జావేద్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు బడే రామారావు, బి రవి కుమార్, జక్కు ప్రవీణ్ కుమార్, జీ శంకర్రావు, ఎస్ శ్రీరాములు, బి శ్రీరంజన్, వై వెంకటరమన, ఎస్ శ్రీరాములు నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు ఏం సత్యం నాయుడు, బలగ నాగేశ్వరరావు, బి కృష్ణమూర్తి, వి గురురాజు, మజ్జి శేఖర్, ఏం విశ్వనాధం, బి రామకృష్ణ, వై ప్రతాప్, ఎస్ రాజారావు, సిహెచ్ శివాజీ, కే సత్యన్నారాయణ, టి రవికుమార్, బి త్రినాథ, స్కూల్ కమిటీ చైర్మన్ పి శ్రీనివాసరావు, ఏ రామకృష్ణ, ఉదయాన సంకుంతలమ్మ, ఎక్స్ సర్పంచ్ మహాపాత్రు రాజులమ్మ, గణేష్, మజ్జి కృష్ణ, సుందరరావు, సన్యాసి నాయుడు, లచ్చయ్య, మండల అధికారులు ఎంపిడిఓ, ఏంఆర్ఓ, ఏఓ, ఏపిఓ, ఏపిఏం, వ్యవసాయ అధికారి, హౌసింగ్ ఏఈ, ఎలక్ట్రికల్ ఏఈ, ఇతర అధికారులు, స్టేట్ డైరెక్టర్లు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైకాపా ప్రభుత్వం జీవో నెంబర్ 1 రద్దు చేయాలి... వియ్యపు చిన్న డిమాండ్

పరవాడ, (విశాఖ సమాచారమ్): అప్రజాస్వామికమైన జీవో నెం.1 ని వెంటనే వైకాపా ప్రభుత్వం రద్దు చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యాపు చిన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలపై మాట్లాడే గొంతులను అణచిదొక్కేందుకే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.1ని జారీ చేసింది. నిరంకుశ నిర్ణయాలతో పాలన కొనసాగిస్తున్న జగన్రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని చిన్న అన్నారు. జీవో నెం.1 చీకటి జీవోగా చరిత్రలో నిలిచిపోతుందని, గతంలో ప్రభుత్వ వైఫల్యాలను పత్రికలు, మీడియా బయటపెడుతున్నాయనే కక్షతో జీవో నెం.2430 తెచ్చారు. ఇప్పుడు ఏకంగా ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు నోరెత్తకుండా చేయాలనే ఉద్దేశ్యంతో జీవో నెం.1 తెచ్చారు. ప్రజలు, పత్రికలు, ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీయకూడదు, తప్పుల్ని ఎత్తి చూపకూడదు అనడం ప్రజాస్వామ్యాన్ని హరించడమే. జగన్ రెడ్డి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడం దుర్మార్గం. ఉద్యమం అనే మాట ఎంతో పవిత్రమైనది. ప్రభుత్వ అన్యాయాలను, అవినీతిని, ప్రజా సమస్యలను ఎండగడుతూ ప్రజాస్వామ్యం ప్రజలకు కల్పించే హక్కుల సాధనకు ఆయుధంగా ఉన్న ఉద్యమాలను అణగదొక్కేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు. ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు అసలు సభలే పెట్టకూడదు, సమావేశాలు నిర్వహించకూడదు అనేలా రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడం దుర్మార్గం. రాజ్యాంగం కల్పించిన భావవ్యక్తీకరణ స్వేచ్ఛను కూడా హరించే విధంగా జగన్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతోంది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సభలు, సమావేశాలు, రోడ్ షోలకు ప్రజల నుంచి అశేషమైన ప్రజాదరణ వస్తుండడంతో చూసి ఓర్చుకోలేకే జీవో నెం.1తో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలకు నిరసన తెలియజేసే హక్కు లేదా?

వైయస్ జగన్మోహన్రెడ్డికి ఓటమి భయం పట్టుకుందన్న విషయం ఈ ఉత్తర్వుల ద్వారా మరోసారి స్పష్టమైంది. ప్రతిపక్ష పార్టీలు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు అవసరమైన భద్రత కల్పించకుండా ప్రజల ప్రాణాలు బలిగొంటున్నది జగన్రెడ్డి కాదా? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్రెడ్డి నిర్వహించిన సభలు, సమావేశాలకు, పాదయాత్రకు అనుమతి ఇవ్వకుంటే జగన్రెడ్డి ఇంట్లో నుంచి కాలు బయటపెట్టేవాడా? జగన్రెడ్డి పాదయాత్ర నుంచి రోడ్షోల వరకు ప్రతి కార్యక్రమానికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అవసరమైన భద్రతా చర్యలు కల్పించడం జరిగింది అని వియ్యపు చిన్నా చెప్పడం జరిగింది. ఇప్పుడు కనీస భద్రత కల్పించకుండా వేధింపులకు గురిచేస్తున్నారు. ప్రభుత్వ వేధింపులకు, ఆంక్షలకు భయపడేదని చిన్న అంటున్నారు.

# 500 మంది మత్స్యకారుల అర్ధనగ్న ప్రదర్శన



కాకినాడ, (విశాఖ సమాచారమ్): కోటిపల్లి నుండి పాతకోట రాంప్ వరకు 50 పడవలతో 500 మంది మత్స్యకారులు అర్ధనగ్న ప్రదర్శన తో నిరసన వ్యక్తం చేశారు. వెంటనే ఇసుక ర్యాంప్ తొలగించాలి. మత్స్య కారులు జీవనోపాది కల్పించాలి. అని నినాదం చేశారు. ఈ కార్యక్రమంలో దోమ ఆదినారాయణ, కర్రి చిట్టిబాబు, పేమ్మాడి మల్లేశ్వరరావు, ఎర్రంశెట్టి రామరాజు, యాట్ల నాగేశ్వరరావు, పామర్తి బాబీ, కోటిపల్లి శ్రీను, పాలిక శ్రీరాములు, పాలేపు ఎల్లయ్య, కొల్లి వెంకటేశులు, పెసంగి రాంబాబు, సంగాడి శ్రీను, మల్లాడి సత్యనారాయణ, మల్లాడి వెంకటేశులు, ఆడదారి అప్పారావు, మనకపిల్లి వెంకటేశులు, పేమ్మడి శ్రీను, తదితరులు అధిక సంఖ్యలో మత్స్య కారులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు గౌరవం కల్పిస్తూ పథకాలు అందిస్తున్నారు



కాకినాడ, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మానవతా దృక్పథంతో పరిపాలన సాగిస్తున్నారని.. లబ్ధిదారులకు గౌరవం కల్పిస్తూ పథకాలు అందిస్తున్నారని కాకినాడ ఎంపీ వంగా గీత పేర్కొన్నారు. కాకినాడ స్మార్ట్సిటీ కార్పొరేషన్ సమావేశ మందిరంలో వైఎస్సార్ పెన్షన్ కానుక కింద నెలనెలా అందించే మొత్తాన్ని రూ. 2,500 నుంచి రూ. 2,750కు పెంచి, పంపిణీచేసే జిల్లాస్థాయి కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, కాకినాడ అర్బన్ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా ఛైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కాకినాడ మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, కాకినాడ కమిషనర్ కె.రమేష్, అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహరావు, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో ఎంపీ వంగా గీత మాట్లాడుతూ మంచి మనసున్న మనిషి ముఖ్యమంత్రి అయితే పరిపాలన ఎలా అందుతుందో తెలిపేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పరిపాలనా విధానం అన్ని రాష్ట్రాలనూ ఆకర్షిస్తోందని.. పింఛనుదారులకు ఆత్మగౌరవం కల్పిస్తూ పెన్షన్లను అందిస్తున్నారన్నారు. అడక్కుండానే అన్నీ ఇచ్చే వ్యక్తి జగన్ మోహన్రెడ్డి అని.. అర్హత ఉంటే చాలు పథకాలను అందించేందుకు దేశంలో ఎక్కడాలేని విధంగా గ్రామ, వార్డు వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టారని తెలిపారు. దేశంలో ఇప్పటికే 6-8 రాష్ట్రాలు వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టేందుకు అధ్యయనం చేస్తున్నట్లు వివరించారు. ఉన్న పెన్షన్లను తీసేస్తున్నారంటూ కొందరు అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని.. ఉన్న పెన్షన్లకు తోడు కొత్తగా 12,448 పెన్షన్లను మంజూరు చేసినట్లు ఎంపీ వంగా గీత వెల్లడించారు.

అత్యంత పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ: కలెక్టర్ డా. కృతికా శుక్లా:- కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న నవరత్నాలు కార్యక్రమాల్లో వైఎస్సార్ పెన్షన్ కానుక ముఖ్యమైందని, జిల్లాలో 2023, జనవరి నుంచి 2,76,414 మంది లబ్ధిదారులకు నెలకు రూ. 76.02 కోట్లు అందించడం జరుగుతోందని తెలిపారు. వృద్ధాప్య, వితంతు, చేనేత, మత్స్య, కల్లు గీత కార్మికులు, కళాకారులు తదితర 16 రకాల పెన్షన్లను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కుల, మత, రాజకీయలతో సంబంధం లేకుండా గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థల ద్వారా పెన్షన్లు అందిస్తున్నట్లు వివరించారు. వృద్ధులు, వితంతువులు తదితరులు పెన్షన్ మొత్తంతో స్వతంత్రంగా, ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. నూతన సంవత్సరం మొదట్లో ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండటం చాలా ఆనందం కలిగిస్తోందన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే అసమానతలు తొలగి.. సమానత నెలకొనాలని.. ఆ దిశగా వెళ్లేందుకు వైఎస్సార్ పెన్షన్ కానుక వీలుకల్పిస్తోందన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరికీ పెన్షన్ తొలగించడం జరగలేదని.. పెన్షన్లు తొలగిస్తున్నారంటూ వస్తున్న వదంతులను నమ్మవద్దని స్పష్టం చేశారు. కొత్తగా ఇప్పుడు 12,448 పెన్షన్లు మంజూరు చేసినట్లు వివరించారు. వైఎస్సార్ పెన్షన్ కానుక పథకాన్ని సద్వినియోగం చేసుకొని కొత్త సంవత్సరంలో అందరూ ఆరోగ్యంతో ఆనందంగా జీవించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

అవినీతి రహితంగా సంక్షేమ పథకాల అమలు: శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి:- రాష్ట్రంలో అవినీతి రహితంగా, సిఫార్సుల అవసరం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాకినాడ అర్బన్ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓ అన్నగా, తమ్ముడిగా, ఇంటికి పెద్ద కొడుకుగా జగనన్న అమ్మఒడి, సున్నావడ్డీ, రుణ మాఫీ, ఆరోగ్యశ్రీ తదితర కార్యక్రమాలు, పథకాలను అమలుచేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి పేదవాని ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండానే ప్రజలకు పెన్షన్ వంటి పథకాలు అందుతున్నాయన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయానికి కాకినాడ పట్టణంలో 15,500 వరకు పెన్షన్లు ఉండేవని.. ఇప్పుడు ఆ సంఖ్య 26,500కు పెరిగిందని చంద్రశేఖరరెడ్డి వివరించారు. కార్యక్రమం సందర్భంగా వైఎస్సార్ పెన్షన్ కానుకకు సంబంధించిన మెగా చెక్ను లబ్ధిదారులకు అందజేశారు. అదే విధంగా కొత్తగా పెన్షన్ మంజూరైన వారికి పెన్షన్ పుస్తకాలను ఎంపీ వంగా గీత, కలెక్టర్ డా. కృతికా శుక్లా, శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ పెన్షన్ కానుక లబ్ధిదారులు, మాజీ కార్పొరేటర్లు తదితరులు హాజరయ్యారు.

# 23 మంది భక్తులను మృత్యువు రూపంలో మింగేసిన మర్రిచెట్టు !

బెంగళూరు/బెళగావి: కర్ణాటకలోని బెళగావి జిల్లాలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 6 మంది మరణించారు. రామదుర్గ తాలూకా చుంచనూర్ గ్రామ సమీపంలో బొలెరో వాహనం మలుపు వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న మర్రి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 6 మంది దుర్మరణం చెందారు. 10 మందికి తీవ్రగాయాలైనాయి.

బొలెరో పికప్ వాహనంలో 23 మంది ప్రయాణిస్తున్నారని వెలుగు చూసింది. వీరిలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా, ఆసుపత్రికి తరలిస్తుండగా ఒకరు మృతి చెందారని పోలీసులు చెప్పారు. మృతదేహాలను రామదుర్గ తాలూకా ఆసుపత్రికి తరలించారు, ప్రస్తుతం బెళగావి జిల్లా ఎస్పీ డాక్టర్ సంజీవ్ పాటిల్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు సేకరించారు.

మనమవ్వ మగాడి (25), దీపా హరిజన్ (31), సవితా ముండాస్ (17), సుప్రీత హరిజన్ (11), యల్లప్ప బన్నూర (42), ఇంద్రవ్వ సిద్దమేత్రి (24) అనే ఆరు మంది ఈ ప్రమాదంలో మృతి చెందారు. వీరంతా హులకుంట గ్రామం నుంచి సవదత్తి యల్లమ్మ ఆలయానికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. హులకుంట గ్రామం నుంచి సవదత్తి యల్లమ్మ ఆలయానికి కాలినడకన భక్తులు బయల్దేరారు. ఈ సమయంలో దారిలో గూడ్స్ వాహనంలో 23 మంది భక్తులు కూర్చున్నారు.

కటకోల సమీపంలో అర్ధరాత్రి భక్తులు భోజనాలు చేసి సవదత్తికి వెళ్తుండగా గూడ్స్ వాహనం మర్రి చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో 6 మంది మృతి చెందగా, 10 మందికి పైగా గాయపడ్డారు, వారిని గోకాక్ సహా వివిధ ఆసుపత్రులకు తరలించారు. ప్రస్తుతం క్షతగాత్రులు కోలుకుంటున్నట్లు సమాచారం. మరణించిన ఆరుగురు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున పరిహారం అందజేస్తామని బెళగావి జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి గోవింద కారజోల మీడియాకు చెప్పారు. క్షతగాత్రుల వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి గోవింద కారజోళ బాధితులకు హామీ ఇచ్చారు.




# ఈ బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి స్ట్రోక్ ఎక్కువగా వస్తుందట..



**హెల్దీ డైట్..** మంచి ఆహారం తీసుకోవడం అనేది మీరు స్ట్రోక్ నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకునేలా చేస్తుంది. తాజా పండ్లు, కూరగాయల్ని తీసుకోవడం మంచిది. అదే విధంగా ఎక్కువగా కొవ్వు ఆహారానికి దూరంగా ఉంటూ ట్రాన్స్ ఫ్యాట్స్, ఫైబర్ ఎక్కువగా ఉన్న ఫుడ్స్ తీసుకుంటే కొలెస్ట్రాల్‌ని తగ్గించొచ్చు.

**సరైన బరువు..** బరువు కారణంగా అనేక సమస్యలు వస్తాయి. అందుకే బరువుని ఎప్పుడు అదుపులో ఉంచుకోవాలి. దీనిని మీరు బీఎమ్ఐ ప్రకారం చూసుకోవచ్చు.

**రెగ్యులర్ వర్కౌట్..** వర్కౌట్ కూడా మన బరువుని మేనేజ్ చేయడంలో హెల్ప్ చేస్తుంది. సరైన బరువు కారణంగా కొలెస్ట్రాల్, బ్లడ్ ప్రెజర్ సమస్యలు ఉండవు. సాధారణంగా వారంలో రెండున్నర గంటలైనా మీకు నచ్చిన వర్కౌట్ చేయడం ఉత్తమం.

**అలవాట్లకి దూరంగా..** వీటితో పాటు మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండడం మంచిది. దీనివల్ల చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి. అదే విధంగా ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా చూసుకుంటూ రెగ్యులర్‌గా డాక్టర్ చెకప్స్ తీసుకోవడం మంచిది.

ఓ కొత్త అధ్యయనం ప్రకారం, స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంటే మీ రక్తాన్ని ఓ సారి చెక్ చేయాలి. ఇస్కీమిక్ స్ట్రోక్ వచ్చినప్పుడు మెదడులోని కొంత భాగానికి రక్త సరఫరా తగ్గుతుంది. ఇది మెదడు కణజాలం ఆక్సిజన్, పోషకాలను పొందకుండా అవుతుంది. దీని వల్ల మెదడు కణాలు నిమిషాల్లో చనిపోతాయి. ఈ పరిశోధనలు యువకుల్లో స్ట్రోక్స్ గురించి తెలుసుకోవడానికి, వాటిని ఆపేందుకు కొత్త మార్గాలను వెతుకుతాయని న్యూరాలజీ అనే పేపర్‌లో ప్రచురించారు.

ఎర్ర రక్త కణాల ఉపరితలంపై యాంటీ బాడీస్, వారసత్వంగా వచ్చిన యాంటీ జెనిక్ పదార్థాలు వంటి రసాయనాల ఉనికి ఆధారంగా బ్లడ్ టైప్స్‌గా విడిపోతాయి. బ్లడ్ గ్రూప్స్ A,B, AB, O ఉన్నాయి. వ్యక్తి బ్లడ్ గ్రూప్ వారి పేరెంట్స్ జన్యువుల ద్వారా వస్తుంది.

యూరప్, ఆసియా నుండి జెనెటిక్, ఇస్కీమిక్ స్ట్రోక్‌పై 48 అధ్యయనాలను పరీక్షించారు. వీరిలో పక్షవాతం ఉన్నవారు 16 వేల మంది కాగా, లేని వారు 5.7 లక్షల మంది ఉన్నారు. కొంతమందికి 60 ఏళ్ళ కంటే ముందుగానే స్ట్రోక్ రాగా.. దీనిని ఇస్కీమిక్ స్ట్రోక్ అంటారు. 9 వేల మందికి 60 ఏళ్ళ తర్వాత వచ్చింది.

ఇతర బ్లడ్ గ్రూప్స్‌తో పోలిస్తే A బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి 60 ఏళ్ళ లోపే స్ట్రోక్ వస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. ఎ గ్రూప్ ఎందుకు ఎక్కువ ప్రమాదంలో ఉందో తెలియాల్సి ఉంది. కానీ, రక్త నాళాలను లైన్ చేసే ప్లేట్‌లెట్స్, కణాలు, ఇతర ప్రసరించే ప్రొటీన్స్ వంటి రక్తం గడ్డకట్టే కారకాలతో దీనికి సంబంధం ఉంటుంది. ప్రత్యేకంగా బ్లడ్ గ్రూప్స్ A, O లతో ముడి పడి ఉన్న తేడాలు ఎర్లీ స్ట్రోక్‌ని సూచిస్తున్నాయి. ఈ తేడాలు ఉన్న వ్యక్తులకి రక్తం గడ్డకట్టే అవకాశం ఉండడంతో స్ట్రోక్‌కి దారి తీస్తుందని బాల్టిమోర్‌లోని యూనివర్శిటీ మేరీ ల్యాండ్ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన రచయిత బ్రాక్స్టన్ డి.మిచెల్, పీహెచ్‌డి, ఎమ్‌పిహెచ్ చెబుతున్నారు.

O బ్లడ్ గ్రూప్‌కి ఇతర గ్రూప్స్ వారితో పోలిస్తే స్ట్రోక్ వచ్చే ప్రమాదం 12 శాతం తక్కువగా ఉందని చెబుతున్నారు. A బ్లడ్ గ్రూప్ వారికి 60 ఏళ్ళలోపే స్ట్రోక్ వచ్చే ప్రమాదం 16 శాతం ఎక్కువగా ఉంది.

నాన్ O బ్లడ్ గ్రూప్స్ స్ట్రోక్ ప్రమాదంతో ముడిపడి ఉన్నాయి. స్ట్రోక్‌తో సంబంధం ఉన్న జన్యు వైవిధ్యాలను గుర్తించేందుకు పరిశోధకులు క్రోమోజోమ్స్‌ని చూశారు. వారు స్ట్రోక్, A, AB, B, O బ్లడ్ టైప్‌ని నిర్ణయించే జన్యువుని కలిగి ఉన్న క్రోమోజోమ్ మధ్య సంబంధాన్ని కనుగొన్నారు. నియంత్రణలతో పోలిస్తే ఎర్లీ, లేట్ స్ట్రోక్స్ కూడా బి బ్లడ్ గ్రూప్‌లో ఎక్కువగా ఉంటాయి.

స్ట్రోక్ ఎలా వస్తుందనే దానిపై మరింత కచ్చితమైన విషయం అవగాహనను అభివృద్ధి చేయడంలో సాయపడటానికి పరిశోధన అవసరం. ఇది ఎర్లీ స్ట్రోక్ నివారణ ట్రీట్‌మెంట్‌కి హెల్ప్ అవుతుంది. దీంతో స్ట్రోక్ నుంచి ప్రజలు తమని తాము కాపాడుకోవచ్చు.

# బరువు కంట్రోల్‌లో ఉండాలంటే.. మెంతికూర తినాలి..!



ఆకు కూరలు మన డైట్‌లో ఎక్కువగా తీసుకుంటే.. ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని మనకు తెలుసు. ముఖ్యంగా మెంతి కూరలోని పోషకాలు.. మనల్ని చాలా అనారోగ్యాల నుంచి రక్షిస్తాయి. ముఖ్యంగా శీతాకాలం మన డైట్‌లో మెంతి కూరను ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో మన శరీరంలో ఇమ్యూనిటీ కొంచెం తక్కువగా ఉంటుంది. మన వ్యాధినిరోధక శక్తిని మెరుగుపరచుకోవడానికి.. మెంతికూర సహాయపడుతుంది. మెంతికూరలో డైటరీ ఫైబర్, ప్రొటీన్, విటమిన్ ఏ, సీ, బీ, ఐరన్, కాల్షియం, సోడియం, పొటాషియం, రాగి, మెగ్నీషియం, పాస్పరస్, జింక్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి.

**బరువు కంట్రోల్‌లో ఉంటారు..** శీతాకాలంలో మనం బరువు పెరిగే.. ఛాన్సెస్ ఎక్కువగా ఉంటాయి. చలి కారణంగా.. వర్కవుట్స్ చేయడం కుదరదు. ఈ కాలంలో బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మెంతి కూర సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. ఇందులో ఉండే ఫైబర్... ఆహారాన్ని సక్రమంగా జీర్ణం చేయడంలో సహకరిస్తుంది. ఇది చాలా కాలం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. దీని వల్ల కడుపు చాలా కాలం పాటు నిండుగా ఉంటుంది. అతిగా తినే అలవాటునీ తగ్గిస్తుంది. ఈ రెండూ బరువు పెరగకుండా చేస్తాయి.

**క్యాన్సర్‌కు చెక్..** మెంతికూరలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దీనిలో విటమిన్ సి, విటమిన్ ఎ, బీటా కెరోటిన్ మెండుగా ఉంటాయి. శరీర జీవక్రియ సరిగ్గా లేకపోతే.. ఫ్రీ రాడికల్స్ ఏర్పడతాయి. దీని కారణంగా మన శరీరంలో కణాలు, అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. మెంతికూరలోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. తద్వారా ఇన్‌ఫ్లమేటరీ పరిస్థితులు, ఇన్‌ఫెక్షన్లు, క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్యల నుంచి రక్షణ లభిస్తుంది. మెంతి కూరలో యాంటీకార్సినోజెనిక్ లక్షణాలు ఉన్నాయి. మెంతికూరలోని సపోనిన్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. పెద్దప్రేగు, ప్రోస్టేట్ క్యాన్సర్‌లో ఇది ప్రభావవంతంగా ఉంటుందని అధ్యయనం వెల్లడించింది.


**కడుపులో సమస్యలు మాయం..** మెంతికూరలోని పీచు సూక్ష్మజీవులకు ఆహారంగా పనిచేస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. అవి ప్రేగుల నుంచి టిని పీల్చుకుంటాయి, పేగులను మృదువుగా చేస్తాయి. మెంతికూర తరచుగా మన డైట్‌లో చేర్చుకుంటే.. బౌల్ మూవ్‌మెంట్ మంచిగా జరుగుతుంది. మెంతి కూర అజీర్తి, మలబద్ధకం, ఇన్ఫ్లమేషన్ వంటి సమస్యలను దూరం చేస్తుంది.

**షుగర్ పేషెంట్స్‌కు మంచిది..** మెంతి కూర రక్తంలో గ్లూకోజ్‌ను నియంత్రించడంలో సహాయపడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మెంతికూరలో ఉండే అమైనో యాసిడ్‌కు యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇది ఇన్సులిన్ స్రావాన్ని ప్రేరేపిస్తుంది, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. దీంతో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్‌ను నివారించడానికీ ఇది ఎఫెక్టివ్‌గా ఉంటుంది.

**ఎముకలు స్ట్రాంగ్‌గా ఉంటాయి..** ఇందులో ఎక్కువ మోతాదులో క్యాల్షియం, మెగ్నీషియం, కొద్దిమోతాదులో డి లభిస్తాయి. ఇవి ఎముకల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. మెంతికూరలో డయోస్జెనిన్ ఒక సమ్మేళనం ఉంటుంది. ఇది ఆస్టియోపోరసిస్ ముప్పును తగ్గిస్తుంది.

**గుండెకు మేలు చేస్తుంది..** మెంతికూరలో గెలాక్టోమన్నన్ ఉంటుంది. ఇది మీ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. అధిక కొలెస్ట్రాల్‌తో ఇబ్బందిపడే వారు క్రమం తప్పక మెంతి కూరను తీసుకోవడం మంచిదంటున్నాయి పలు అధ్యయనాలు. దీనిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. పొటాషియం హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి.

# రోజూ నానబెట్టిన 2 వాల్‌నట్స్‌ని తింటే ఎన్ని లాభాలో తెలుసా?



నానబెట్టిన వాల్ నట్స్ ప్రయోజనాలు: సాధారణంగా నట్స్ చాలా ఆరోగ్యకరమైన స్నాక్స్. మరియు ఇది అందరికీ రుచికరంగా కూడా ఉంటుంది. ప్రతిరోజూ కొన్ని గింజలను తినడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి మరియు శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అయితే గింజలను పచ్చిగా తినడం కంటే నీటిలో నానబెట్టడం మంచిదని చాలా మంది చెప్పడం మీరు విన్నారు. ఎందుకంటే గింజలను నీటిలో నానబెట్టి తింటే అవి శరీరానికి సులభంగా జీర్ణమవుతాయి.

చాలా మంది బాదం పప్పు తింటారు. కానీ మెదడు ఆకారంలో ఉండే వాల్‌నట్స్‌లో బాదం కంటే ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఈ వాల్‌నట్‌లను నీటిలో నానబెట్టడం మంచిది. ఇది ఫైటిక్ యాసిడ్ మొత్తాన్ని తగ్గిస్తుంది మరియు శరీరం సులభంగా గ్రహించబడుతుంది. బలహీనమైన పేగులు ఉన్నవారు వాల్‌నట్‌లను పచ్చిగా తింటే జీర్ణ సమస్యలు ఎక్కువగా ఉంటాయి.

**వాల్‌నట్‌లోని పోషకాలు :** అధిక కార్బోహైడ్రేట్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వు, ఫైబర్, విటమిన్లు, కాల్షియం, ఐరన్ పొటాషియం ఈ మూలకాలన్నీ ఆరోగ్యకరమైన రీతిలో బరువు తగ్గాలనుకునే వారికి అద్భుతమైన చిరుతిండి.

మధుమేహానికి మంచిది డయాబెటిక్ పేషెంట్లు రోజూ నానబెట్టిన వాల్‌నట్‌లను తీసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా టైప్-2 మధుమేహ వ్యాధిగ్రస్తులు నానబెట్టిన వాల్ నట్స్ తినడం చాలా మంచిది.

క్యాన్సర్‌ను నివారిస్తుంది వాల్‌నట్స్‌లో యాంటీఆక్సిడెంట్లు మరియు శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించే కొన్ని సమ్మేళనాలు ఉంటాయి. ముఖ్యంగా నీళ్లలో నానబెట్టిన వాల్ నట్స్ ను రోజూ తింటే పెద్దపేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం నివారిస్తుంది.

బరువు తగ్గడంలో సహాయపడుతుంది నీటిలో నానబెట్టిన వాల్ నట్స్ తింటే బరువు తగ్గవచ్చని మీకు తెలుసా? వాల్‌నట్స్‌లో కాల్షియం, పొటాషియం, ఐరన్, కాపర్ మరియు జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరంలోని జీవక్రియను పెంచి శరీరంలోని అదనపు కొవ్వులను కరిగించడంలో సహాయపడతాయి. మరియు వాల్‌నట్‌లను తిన్నప్పుడు, ఇది చాలా కాలం పాటు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. ప్రధానంగా అతిగా తినడం నిరోధించడానికి.

మంచి నిద్రకు తోడ్పడుతుంది మీరు రాత్రిపూట మంచి ప్రశాంతమైన నిద్రను పొందలేకపోతున్నారా? కాబట్టి రోజూ 2 నానబెట్టిన వాల్ నట్స్ తినండి. అందువల్ల, వాల్‌నట్‌లోని మెలటోనిన్ మంచి ప్రశాంతమైన నిద్రను పొందడంలో సహాయపడుతుంది. మరి ఈ వాల్ నట్స్ ను ఉదయం, రాత్రి తింటే మంచి నిద్ర వస్తుంది.

ఎముకలు, దంతాలు దృఢంగా మారుతాయి వాల్‌నట్స్‌లోని కొన్ని పదార్థాలు ఎముకలు మరియు దంతాలను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. కాబట్టి మీరు ఎముకలకు సంబంధించిన సమస్యలతో బాధపడుతుంటే, రోజూ 2 నానబెట్టిన వాల్‌నట్‌లను తినండి.

చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది రోజూ నీటిలో నానబెట్టిన వాల్‌నట్‌లను తినడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను స్థిరంగా ఉంచుతుంది మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది. అంతే కాకుండా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

వాపు సమస్యను తగ్గిస్తుంది వాపు ఉన్నవారు వాల్‌నట్‌లను తినాలి, ఇది మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. చికిత్స చేయకుండా వదిలేస్తే, మంట పెద్ద ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. వాల్‌నట్స్‌లోని ఫాలిఫెనోలిక్ కంటెంట్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది.

గుండె సమస్యలను నివారిస్తుంది ఇటీవలి కాలంలో చాలా మందిలో గుండె సమస్య కనిపిస్తుంది. మన జీవనశైలి మరియు ఆహారం మన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి కాబట్టి, వాల్‌నట్‌లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి మరియు స్ట్రోక్‌లను నివారిస్తాయి. మీరు రోజుకు రెండు వాల్‌నట్స్ తింటే ఈ ప్రయోజనాలను పొందవచ్చు.

వాల్నట్ ప్రయోజనాలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచి ఆహారం వాల్ నట్ గుజ్జు తినడం మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచిది, ఇందులోని పీచు రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆకలిని నియంత్రించడానికి మరియు ఉల్లాసంగా ఉండటానికి దీన్ని అల్పాహారంగా ఉపయోగించవచ్చు.

మెదడు ఆరోగ్యానికి మంచిది నానబెట్టి తిన్నా, అలాగే తిన్నా మెదడు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ ఇ మెదడును మరింత చురుగ్గా మార్చడంలో మరియు జ్ఞాపకశక్తిని కొనసాగించడంలో సహాయపడుతుంది. వృద్ధాప్యంలో అల్జీమర్స్ వ్యాధిని నివారించడంలో సహాయపడుతుంది.

నానబెట్టిన వాల్‌నట్‌లను తింటే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది ఉదయం ఒక గ్లాసు నీళ్లు తాగిన తర్వాత దీన్ని తినండి. నానబెట్టిన వాల్ నట్ తిన్న రెండు గంటల తర్వాత అల్పాహారంగా కూడా తీసుకోవచ్చు. మీకు వాల్‌నట్‌లను ఒకటి మాత్రమే తినడం ఇష్టం లేకుంటే, వాటిని ఇతర నట్స్(గింజల)తో కలిపి తింటే, మీరు అద్భుతమైన రుచితో పాటు, బోలెడు ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందుతారు.

# కాఫీ, టీతో పాటు బజ్జీ, పకోడీలు తింటున్నారా..?



టీ, కాఫీతో పాటు చిరుతిండిని తీసుకుంటే. ముఖ్యంగా వర్షకాలం, చలికాలంలో చల్లటి వాతావరణంలో పకోడీలు, బజ్జీలతో పాటు టీ, కాఫీలు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయి. పకోడీ, బజ్జీ విత్ టీ, కాఫీ అందరినీ ప్రియమైన కాంబినేషన్‌గా చెబుతారు. బజ్జీ, పకోడీ తినడానికి ఇష్టపడని వారు ఉండరు . మీరు కూడా వాటిని కలిసి తింటుంటే, ఇప్పుడు జాగ్రత్త వహించండి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది ఆరోగ్యానికి అతి ప్రమాదకరం అంటున్నారు. టీతో పాటు పకోడీలు, బజ్జీలు తినడం హానీకరం అంటున్నారు. ఇది కడుపు సమస్యలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. ఇలా తినడం వల్ల శరీరంలో పోషకాల లోపం ఏర్పడుతుంది. అజీర్తి సమస్య కూడా రావచ్చునని చెబుతున్నారు.

టీతో వీటిని ఎప్పుడూ తినకూడదు: పచ్చి కూరగాయలు, ఏదైనా పండ్లను టీతో పాటు తినకూడదు. పచ్చి కూరగాయలను టీతో కలిపి తినడం వల్ల జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం పడుతుంది. అలాగే, మొలకెత్తిన పప్పులు, సలాడ్ వేడి టీతో తినకూడదు. ఇది కూడా హానికరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

టీ తాగిన వెంటనే ఇవి.. టీ తాగిన వెంటనే నీళ్లు తాగకూడదని పెద్దలు చెబుతుంటారు. ఇది నిజం. శాస్త్రీయంగా టీ తాగిన తర్వాత నీళ్లు తాగకూడదు. ఇది జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. ఇలా చేయడం వల్ల దంతాలు పాడైపోయే ప్రమాదం ఉంది.

# ఈ ఐదు రకాల ఆహారాలతో అద్భుతమైన ప్రయోజనం



మన ఆరోగ్యంగా ఉండటం, మెదడు చురుకుగా పని చేయాలంటే మంచి పోషకాలున్న ఆహారం తీసుకోవడం ఎంతో ముఖ్యం. పలు ఆహారాల వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా వివిధ వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు. ఒమేగా-3 ఉండే ఆహారం తీసుకున్నట్లయితే ఎంతో మేలు జరుగుతుందంటున్నారు. ఒమేగా-3 కొవ్వు ఆమ్లం మంచి కేలరిలను అందిస్తుంది. మీ శరీరానికి శక్తిని ఇస్తుంది. గుండె పనితీరు మెరుగు పరుస్తుంది. ఊపిరితిత్తుల పనితీరు మెరుగు పరుస్తుంది. అయితే మన శరీరంలో ఉత్పత్తి చేసే అనేక రకాల కొవ్వులు ఉన్నాయి. ఒమేగా-3 ముఖ్యమైనది.

మనం ఆరోగ్యంగా ఉంటే మన శరీరం, మెదడు చక్కగా పనిచేస్తాయి. అలాగే సంతోషంగా కూడా ఉంటాం. ఇలా ఉండాలంటే మనం సరైన ఆహారం తీసుకోవడం అనేది చాలా ముఖ్యం. మన శరీరం సరిగ్గా పని చేసే తీరుకు చాలా కారణాలు ఉంటాయి. అందులో ఒకటి ఒమేగా-3 తీసుకోవడమే. ఒమేగా తీసుకోవడం వల్ల మన గుండె, చర్మం, మెదడు ఆరోగ్యం బాగా ఉంటుంది. అందుకే ఒమేగా త్రీ ఉన్న ఆహారం మీ ప్రతి రోజు భోజనం లో భాగం చేసుకుంటే ఎంతో మంచిదంటున్నారు వైద్యనిపులు. అయితే ఈ ఒమేగా అధికంగా లభించే పదార్థాలు

**అవిసె గింజలు:** అవిసె గింజలు, చియా విత్తనాలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఈ విత్తనాలు ఇనుము, మెగ్నీషియం, ఫైబర్‌తో నిండి ఉంటాయి. ఇవి అధిక కొలెస్ట్రాల్‌తో పోరాడానికి ఉపయోగపడుతుంది.

**వాల్‌నట్స్:** వాల్‌నట్స్‌లో ఒమేగా -3 కొవ్వు అమ్లలు అధిక సంఖ్యలో ఉంటాయి. దట్టంగా ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉన్నాయి. గుండె పనితీరుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయి, కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగు పరుస్తాయి.

**చేపలు:** చేపల్లో కూడా ఒమేగా-3 అధిక శాతం ఉంది. చేపలు తినడం వల్ల చాలా బెనిఫిట్ ఉంటుంది. చేపల్లో ఒమేగా అధిక సంఖ్యలో ఉండడమే కాకుండా మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇవి కండరాల పునరుత్పత్తికి ఉంతగానో ఉపయోగపడుతుంది. రోగ నిరోధక శక్తి పెంపొందడమే కాకుండా ఆరోగ్యంగా ఉంచుతాయి.

**సోయాబీన్స్:** సోయాబీన్స్ లో ఒమేగా-3 ఉంటుంది. ఫైబర్, ప్రొటీన్లుకు సోయా మంచి ఆహారం. సోయాబీన్స్ తీసుకోవడం వల్ల గుండె జబ్బుల నుంచి రక్షించుకోవచ్చు. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**బ్లూబెర్రీస్:** బ్లూబెర్రీస్‌లో కేలరీలు అధిక సంఖ్యలో ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. గుండె జబ్బులకు మంచి ఔషధంగా ఉపయోగపడుతుంది. రక్తపోటు నుంచి కాపాడుతాయి. ఒమేగా-3 సప్లిమెంట్స్ ఉంటాయి. అవి తినడం వల్ల ఎంతగానో మేలు చేస్తాయి.

# చలికాలంలో ఈ మూడు పదార్థాలు డైట్‌లో ఉంటే..ఏ వ్యాధీ దరిచేరదు



చలికాలం అంటే సహజంగానే అందరూ ఇష్టపడతారు. అదే సమయంలో ఇమ్యూనిటీ తగ్గడంతో వివిధ రకాల వ్యాధుల ముప్పు కూడా పెరుగుతుంది. కడుపు నొప్పి, అజీర్తి, మలబద్దకం, జలుబు, దగ్గు వంటి సమస్యలన్నీ చలికాలంలోనే ఎదురౌతుంటాయి.

చలికాలంలో ఎదురయ్యే ఈ వ్యాధుల్నించి సంరక్షించుకునేందుకు కొన్ని సులభమైన చిట్కాలున్నాయి. ముఖ్యంగా డైట్ చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇమ్యూనిటీని మెరుగుపర్చే ఆహార పదార్ధాలు తప్పకుండా తీసుకోవాలి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు ఇమ్యూనిటీని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకే డైట్‌లో కొన్ని పదార్ధాలు తప్పకుండా చేర్చాలి. డైట్‌లో కొన్ని పదార్ధాలు చేర్చితే ఈ వ్యాధులేవీ దరిదాపుల్లో రావు.

**బెల్లంతో ప్రయోజనాలు**

బెల్లంలో ఫాస్పరస్, కాల్షియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దాంతో చలికాలంలో బెల్లం తింటే మెరుగైన ఫలితాలు చూడవచ్చు. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. జలుబు, దగ్గు ఇబ్బందులుంటే బెల్లం అద్భుతంగా పనిచేస్తుంది. శెనగలతో పాటు బెల్లం తింటే..శరీరంలో ఐరన్ లోపం కూడా తొలగిపోతుంది. ఎనీమియా వంటి వ్యాధుల్నించి రక్షించుకోవచ్చు.

**ఖర్జూరం లాభాలు**

ఖర్జూరంలో కాల్షియం, పొటాషియం, విటమిన్లు పుష్కలంగా ఉండటం వల్ల ఖర్జూరం తింటే ఆరోగ్యంపై మంచి ప్రభావం పడుతుంది. ఖర్జూరంలో పెద్ద మొత్తంలో ఉండే ఫైబర్ కారణంగా కడుపు సంబంధిత సమస్యల్నించి ఉపశమనం పొందవచ్చు. ఖర్జూరం తినడం వల్ల శరీరం ఇమ్యూనిటీ పెరుగుతుంది. సీజనల్ వ్యాధులు దరిచేరవు.

## జనవరి 21, 22 తేదీలలో విశాఖలో మొట్టమొదటి థియేటర్ ఫెస్ట్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లిట్ లాంటర్న్ ఫర్ కల్చర్ & లిటరేచర్ వెల్ఫేర్ సొసైటీ, రిజిష్టర్డ్ నాన్ ప్రాఫిట్ సొసైటీ, విశాఖపట్నంలో తన వైజాగ్ జూనియర్ థియేటర్ ఫెస్ట్ ప్రారంభ ఎడిషన్‌ను నిర్వహించనుంది. ఈ ఈవెంట్‌కు విశాఖపట్నంలో ప్రధాన కార్యాలయాలు కలిగి ఉన్న కార్పొరేట్ సంస్థలు దేవీ సీ ఫుడ్స్ లిమిటెడ్, నెక్కంటి సీ ఫుడ్స్, సంధ్యా మెరైన్ లిమిటెడ్, సి.ఎం.ఆర్ షాపింగ్ మాల్ సంస్థలు, వినానా హెటల్, కంకటాల, వైభవ్ జ్యూయలర్స్ మరియు ఐడియా ఫస్ట్‌ల మద్ధతుతో నిర్వహిస్తున్నాయి. ఇది కేవలం పిల్లల కోసం మాత్రమే నిర్వహించబడే రాష్ట్రంలో మొట్టమొదటి థియేటర్ ఫెస్ట్.

ఈ ఫెస్ట్ 4 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లల కోసం తయారు చేయబడిరది.రెండు రోజులలో4 థియేటరు ప్రదర్శనలు, ప్రతి నాటకానికి ముందు ప్రారంభ ప్రదర్శనలు మరియు 6 వర్క్ షాపులను నిర్వహిస్తారు. ప్రొఫెషనల్ థియేటర్ ట్రూప్స్ బర్డ్ ఆఫ ఎ ఫెదర్ (డిల్లీ నుండి) గిల్లో రిపర్టరీ థియేటర్ (ముంబయి నుండి) మరియు సుప్రసిద్ధ స్పానిష్ క్లౌన్ మోనికా శాంటోప్ గారు ఈ ఫెస్ట్ లో ప్రదర్శన ఇవ్వనున్నారు. ఈ ప్రదర్శకులు వర్క్ షాపులను కూడా నిర్వహిస్తారు.

విజెటిఎఫఫ్ 21 జనవరి 2023 (శనివారం) మరియు 22 జనవరి 2023 (ఆదివారం) తేదీలలో సిరిపురంలోని విఎంఆర్‌డిఏ చిల్డ్రన్స్ ఎరీనాలో నిర్వహించబడుతుంది. ఈ ఈవెంట్ పిల్లలు మరియు వారి తల్లిదండ్రులతో కలసి రంగస్థల కళాకారులను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశాన్ని కల్పించడంతోపాటు వర్క్‌షాపుల ద్వారా రంగస్థల నిర్మాణాల యొక్క వివిధ కోణాలను నేర్చుకుంటారు.

ఘోస్ట్ ఆఫ్ ది మౌంట్కెన్ 7 సంవత్సరాలు పైబడిన పిల్లల కోసం మరియు అడ్వెంచర్స్ ఆఫ్ తారా 4 సంవత్సరాల పైబడిన పిల్లల కోసం నిర్వహిస్తారు.

ఈ ఈవెంట్ కొరకు ప్లే టికెట్ ధర రూ.150 మరియు వర్క్‌షాపు టికెట్ ధర రూ. 200 కే, విఐపి రోడ్‌లోని తనిష్క్ షోరూంలో కొనుగోలు చేయవచ్చు. ఈ ఈవెంట్ మరియు నాటకాలకు సంబంధించిన వివరాలు ఫేస్‌బుక్ పేజ మరియు ఇన్‌స్టాగ్రాం పేజిలో అందుబాటులో ఉంటాయి.

ఆసక్తిగల విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాలలు ప్రియా 9866628484 సోనల్ 9985122022 లేదా సంధ్య 9849117400 ని సంప్రదించవచ్చు లేదా ....... కు ఈ మెయిల్ పంపవచ్చు.

## అంధులకు అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ- హెచ్.ఎం జయలక్ష్మి




**చోడవరం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ 214వ జయంతి వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎం.జయలక్ష్మి మరియు ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎం జయలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన అక్షరధాత, అపర మేధావి లూయిస్ బ్రెయిలీ అని అన్నారు. అలాగే ఎంతోమంది అంధులను విద్యావేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, సంగీత కళాకారులుగా, ఉద్యోగులుగా అనేక రంగాల్లో బ్రెయిలీ లిపితో అగ్ర భాగాన నిలిచేటట్లు చేసిన వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అని అన్నారు.

లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని మేడివాడ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మరియు దివ్యాంగ విద్యార్థులకు కలిపి వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి వాటిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు జయలక్ష్మి మరియు గణిత మరియు సోషల్ ఉపాధ్యాయులు అప్పలనాయుడు, విశ్వనాథం గారి చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మేడివాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరియు దివ్యాంగ విద్యార్థులు, ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడు, అప్పలనాయుడు,ఎం.కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ శ్రేణులలో నూతన ఉత్తేజం తెచ్చేందుకే కాఫీ విత్ క్యాడర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల, శ్రేణుల కష్టసుఖాలు తెలుసుకునేందుకే గ్రామాల్లో, వార్డులలో లికాఫీ విత్ క్యాడర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. గ్రామాల్లో వైకాపా చేసిన అవినీతిపై పార్టీ శ్రేణులందరూ సమిష్టిగా పోరాడుదాం అని అన్నారు. అనకాపల్లి మండలం సత్యనారాయణ పురం గ్రామంలో పార్టీ శ్రేణులతో కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమంలో భాగంగా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ పురం గ్రామ పార్టీ నాయకులు జోగా భాను, చిన్ని నాయుడు,చీరా అప్పారావు, చీరా రాజు, సేనాపతి బుజ్జి, వూట శ్రీను, గమిల శ్రీను, అనకాపల్లి శ్రీను, సురిసెట్టి తులసీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ద్వారంపూడి అనుచరులపై చర్యలు తీసుకోవాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కుప్పం నియోజకవర్గం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన అడ్డుకోవడంపై కాకినాడ సిటీ నియోజకవర్గం గుడారగుంట అంబేద్కర్ విగ్రహం నందు శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపడుతున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులపై కర్రలు ఇనప రాడ్లతో దాడి చేసిన ఎమ్మెల్యే ద్వారంపూడి అనుచరులపై చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వారికి వినతి పత్రం అందజేసిన కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు.

## గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అమలుచేసి గ్రామీణ ఆర్థికాభివృద్ధికి అధికారులు కృషిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీ-సర్వే, భూసేకరణ, మ్యుటేషన్స్, జాతీయ రహదారుల ప్రాజెక్టులు మరియు వ్యవసాయ రంగానికి సంబంధించి రబీ కాలానికి ఇ-క్రాప్ బుకింగు, పి.ఎం .కిసాన్ ఇ-కెవైసీ నమోదు, బిందుసేద్యం, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం, పట్టుపరిశ్రమ, వై.ఎస్.ఆర్.చేయూత, గృహ నిర్మాణం మొదలైన పథకాలు అమలు, జిల్లాల వారీగా లక్ష్యాలు సమీక్షించారు. ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ భూ రికార్డులలో తప్పుగా నమోదైన వివరాలు వెంటనే సరిదిద్దాలని, భూ సేకరణ, జాతీయ రహదారుల పనులను రోజువారీగా అధికారులు సమీక్షించాలన్నారు. గడువులోపల రబీ పంట ఇ-క్రాప్ బుకింగు పూర్తిచేయాలని, రైతులందరికీ ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం డబ్బులు అందించుటకు ఇ-కెవైసీ నమోదుచేయాలని తెలిపారు. లక్ష్యం మేరకు బిందు సేద్యం అమలుచేయాలని, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహంలో భాగంగా ఆయిల్ ఫాం పంటకు అందించే ప్రోత్సాహలను రైతులకు అందించాలన్నారు. పట్టు పరిశ్రమ, మత్స్యశాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాలను వేగవంతం చేయాలన్నారు. ఉగాది నాటికి అయిదు లక్షల గృహాలు నిర్మాణం లక్ష్యంగా నిర్మాణాలు పూర్తిచేయాలని, అవసరమైనన్ని నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి జిల్లాకు మంజూరుచేసిన గృహాల నిర్మాణాలు పూర్తిచేయుటకు అధికారులు పర్యవేక్షించాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందించాలని తెలిపారు. సచివాలయ ఉద్యోగుల హాజరును జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, తరచూ తనిఖీలు చేపట్టాలని, సచివాలయాలు పూర్తి స్థాయి సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వై.ఎస్.ఆర్. చేయూత పథకం అమలు ద్వారా గ్రామాలలో ఆర్థికాభివృద్ధి జరిగేలా కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ జిల్లా నివేదికలను తెలియజేస్తూ రెవిన్యూ రికార్డుల పరిశీలన జరుగుతున్నదని, వారం రోజులలో దానిని పూర్తిచేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరు అధికారులతో సమీ క్షిస్తూ ఖరీఫ్ పంటకు 82 శాతం ఇ-పంట నమోదు జరిగిందని, అదేవిధంగా పి.ఎం.కిసాన్ పథకానికి కూడా రైతులందరిచేత ఇ-కెవైసీ చేయించాలని, లేకపోతే రైతుభరోసా పంపిణీలో యిబ్బందులు వస్తాయన్నారు. మత్స్యశాఖ ద్వారా ఏర్పాటవుతున్న స్టాల్స్ కు లబ్ధిదారులకు త్వరగా రుణాలు మంజూరుచేసి ప్రారంభించాలని తెలిపారు. గృహనిర్మాణాలకు సంబంధించి మండల వారీగా లక్ష్యాలు నిర్దేశించి పనులు వేగవంతంచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు ఒ.ఆనంద్, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, జిల్లా మత్స్య శాఖ అధికారి వేమూరి తిరుపతయ్య, జిల్లా పశు సంవర్థక అధికారి ఏ. ఈశ్వర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణపురంలో గోపినంబాల మాధవచార్యుల జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** బ్రాహ్మణ సంఘ జిల్లా నాయకుడు, అర్చక పురోహిత సంఘ జిల్లా నాయకుడు, దివంగత గోపినంబాల మాధవాచార్యులు జయంతి కార్యక్రమం సత్యనారాయణపురంలో గురువారం జరిగింది. సత్యనారాయణపురం కనకదుర్గా దేవాలయం ప్రథమ, ప్రధాన అర్చకులుగా, అనకాపల్లి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన అర్చకు లుగా, పలు ఆలయాల నిర్మాణ, నిర్వాకుడిగా, దాత గా మాధవాచారి చేసిన సేవలను పలువురు వక్తలు సందర్భంగా కొనియాడారు. సత్యనారాయణపురం పాఠశాల తో పాటు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన కృషి ఉందని పేర్కొన్నారు సత్యనారాయణపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, లడ్డూలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెనుమత్స కృష్ణంరాజు, చదరం భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు ధనలక్ష్మి, సురేఖ, రత్నం, వెంకటలక్ష్మి, మణి, మాధవాచార్యులు గారి కుమారుడు గోపినంబాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో టీటీడీ విఫలం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తిరుమల తిరుపతి దేవస్థానములో పాలకవర్గం ప్రభుత్వ యంత్రాంగం జగన్ రెడ్డి వైసీపీ పాలన లాగే నియంతృత్వ పోకడలతో స్వామి వారి భక్తులకు చుక్కలు చూపిస్తున్నారని శ్రీవారి సేవా సమితి అధ్యక్షులు కొణతాల వెంకటరావు ఘాటుగా మండిపడ్డారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ ఆరాధ్య దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వైకుంఠ ఏకాదశి దర్శనాలు ఏర్పాటు చేయడంలో పాలకవర్గం యంత్రాంగం పూర్తిగా విఫలం చెందారని భక్తులకు నానా ఇబ్బందులకు గురి చేశారని గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నేరుగా తిరుమలకు వెళ్లి స్వామి వారి దర్శనాలు చేసుకోవడానికి అవకాశాలు కల్పించి అన్ని ఏర్పాట్లు కల్పించారని వెంకటరావు అన్నారు. నూతన సంవత్సరం వైకుంఠ ఏకాదశి, ద్వాదశి కి భక్తుల గుండెల్లో ప్రత్యేకమైన నమ్మకం విశ్వాసం ఉన్నదని ఆయా రోజుల్లో స్వామివారి దర్శనం చేసుకుంటే వారి కుటుంబాల్లో మంచి జరుగుతుందని అచంచలమైన విశ్వాసంతోటే ఎక్కువ సంఖ్యలో తిరుమల కు చేరుకుంటారని దేవస్థానం పాలకమండలి భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన రీతిలో అంచనాల వేసి ఏర్పాటు చేయవలసిన బాధ్యత వీరిపై ఉందని అలాగే వారికి దేవస్థానం కల్పిస్తున్న మంచినీరు పాలు అన్న ప్రసాదం ఏర్పాటు చేయడంలో ప్రస్తుత పాలకవర్గం వైఫల్యం చెందిందని భక్తులకు అన్నప్రసాద ఏర్పాటు చేయలేక చిన్నపిల్లల్లో వృద్ధులు నానా ఇబ్బందులు పడ్డారని అనేక మంది భక్తులు తమ అహసహాన్ని వ్యక్తపరిచారని అలాగే 300 ప్రత్యేక దర్శనం టికెట్లు, వసతి, 12వ తేదీ నుండి 30 ఒకటో తేదీ 31వరకు ఆన్ లైన్ టికెట్లు ఇప్పటికీ విడుదల చేయలేదని ఎప్పుడు చేస్తారో తెలియజేయడం లేదని తిరుమలకు వచ్చే భక్తులు వివిధ ట్రైన్లో రావడానికి రిజర్వేషన్లు చేసుకోవలసిన ఆవశ్యకత ఉందని సంక్రాంతి సీజన్ లో సొంత ఊర్లకు వచ్చే వారు ఉంటారని రిజర్వేషన్లకు నానా ఇబ్బందులకు పడతారని ఒకవేళ 300 ప్రత్యేక దర్శనం టిక్కెట్లు దొరికినా ట్రైన్ రిజర్వేషన్ లేకపోతే తిరుమల కు వెళ్లడం కుదరదని ఇన్ని ఆటంకాలని దేవస్థానం పాలకవర్గం గుర్తించకుండా తమ అహంకార అధికార దర్పణం చూపిస్తున్నారని వెంకటరావు ఘాటుగా విమర్శించారు. నానాటికి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దిగజార్చుతున్నారని ఇక దేవస్థానంలో జరుగుతున్న అవకతవకలు ఉద్యోగుల బాధ్యతలు బీసీలను అనగా తొక్కడం అనేక ఆరోపణలు వస్తున్నప్పటికీ దేవస్థానం అధికార యంత్రం గానికి పాలకవర్గంనికి చలనం లేదని తాము నమ్మిన పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న చందంగా దేవస్థానం పరిస్థితి ఉందని వెంకటరావు వ్యాఖ్యానించారు. స్వామి వారి దర్శనానికి రావాలంటే నాలుగైదు రోజులు తిరుపతి తిరుమల లో ఉండే విధంగా పరిస్థితి తీసుకు వచ్చారని గతంలో ఉదయం వస్తే తమ మొక్కులు చెల్లించుకుని తిరిగి రాత్రికి తమ గమ్య స్థానాలకి బయలుదేరి ఇంటిల్లపాది స్వామి వారి దర్శనాన్ని ముచ్చటించుకునే వారిని వెంకటరావు తెలిపారు.ఇప్పుడు తిరుమలలో పడుతున్న ఇబ్బందుల గురించి ప్రతి భక్తుడు తమ ఆవేదనను బహిరంగంగా పత్రికలకు, మీడియాకు తెలుపుతున్నారంటే తిరుమలలో వాతావరణం ఏ విధంగా ఉందో ప్రజలు చర్చించుకుంటున్నారని ఇకనైనా దేవస్థానం ప్రతిష్ట కోసం తగిన చర్యలు తీసుకొని స్వామి వారి భక్తులకు ఆటంకాలు లేకుండా సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని వెంకటరావు డిమాండ్ చేశారు.




## విశాఖపట్నం నగరంలో ఈ నెల 8న ఆదిలీలా ఫౌండేషన్ నిర్వహణలో సాంస్కృతిక కార్యక్రమాలు


ఆదిలీలా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. ఎస్ ఆదినారాయణ

**విశాఖపట్నం, (ఆర్ఎన్ఐ):** ఆదిలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8 వ తేదీ ఆదివారం సాయంత్రం 5గం.ల నుండి స్థానిక డాబా గార్డెన్స్ నందు గల అల్లూరి ఆడిటోరియం నందు మన సాంస్కృతీ సాంప్రదాయ కళారూపాలు, భక్తి పాటల తోరణము, ఘంటసాల అవధానం, చెడుగుడు, గీత్ - సంగీత్, ఘంటసాల శతజయంతి ఉత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆదిలీలా ట్రస్ట్ ఫౌండర్ డా. ఎస్ ఆదినారాయణ, కార్యదర్శి డా.రహమతుల్లా లు నేడు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలియజేసారు.

ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు నగరంలోని, సమీప ప్రాంతాల్లో గల కళాభిమానులతో పాటు, కవులు, కళాకారులు, సంఘసేవకులు, ప్రముఖులు ఇదే ఆత్మీయ ఆహ్వానం గా భావించి విచ్చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన కళాకారులు 9312200898 మరియు 7013251613 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని డా. ఆదినారాయణ, డా. రహమతుల్లా లు కోరారు.

## అనారోగ్య బాధితులకు చెక్కులు అందజేసిన రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ.జి. చిన్నికృష్ణ

**ఎలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి ఆదేశాలను అనుసరించి ఎలమంచిలికి చెందిన కొండమంచి వాణి అనే బాలికకు, ఎస్. రాయవరం మండలం సైతారు పేట గ్రామానికి చెందిన కలగా శివాజీ లకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ లక్ష చొప్పున చెక్కులను జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మంజూరు చేశారు. ఆ చెక్కులను అనకాపల్లి ఆర్డీవో ఏ.జి.చిన్ని కృష్ణ స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. కొండమంచి వాణికి పుట్టిన దగ్గరనుంచి మాటలు రాలేదు, చెవులు వినపడలేదు. ఎస్.రాయవరం మండలం సైతాలు పేట గ్రామానికి చెందిన కలగా శివాజీ మూడు సంవత్సరాల క్రిందట మోటార్ బైక్ ప్రమాదంలో తీవ్ర గాయాల బారిన పడి చికిత్స తీసుకున్నారు. అయినప్పటికీ ఆయన అవయవాలు ఏమి పని చేయడం లేదు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వెంటనే జిల్లా కలెక్టర్ చెక్కులను పంపించగా అనకాపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి చిన్ని కృష్ణ వారికి చెక్కులను అందజేశారు.

## తులసిరావుకు నివాళులు అర్పించిన మాజీ మంత్రి దాడి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖ డైరీ చైర్మన్ ఆడారి తులసిరావు పార్థివ దేహాన్ని మాజీ మంత్రివర్యులు, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్ర రావు వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆడారి తులసి రావు కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## విశాఖ స్మార్ట్ సిటీని అగ్రస్థానంలో నిలపండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈజ్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్-2022 లో ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసి విశాఖ స్మార్ట్ సిటీ ని ప్రథమ స్థానంలో నిలపడానికి ప్రయత్నించాలని స్మార్ట్ సిటీ ప్రతినిధి పి లలిత అన్నారు. గురువారం రైల్వే న్యూ కోలనీ సచివాలయంలోని మీటింగ్ హాలు లో మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసిన కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న నగరాలలో జీవన సౌలభ్యం అంశంపై ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయాలని కోరారు. విద్యా, వైద్యం, నీరు, పారిశుధ్యం, రవాణా, గృహ నిర్మాణం, భద్రతా వంటి అంశాలలో గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ అభివృద్దిని తెలియజేస్తూ అభిప్రాయాలు వ్యక్తంచేయాలని కోరారు. ప్రజలు https://eol2022.org/ లింకులో లేదా పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి రేటింగు ని నమోదు చేసి దేశంలోనే మన విశాఖ స్మార్ట్ సిటీని అగ్రస్థానంలో నిలపండి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యునిటీ ఆర్గనైజర్ నిషా, రీసోర్సు పర్సన్ అలివేణి, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.టి.సి లో 22 మందికి కారుణ్య నియామకాలు

**విజయనగరం:** ఆర్.టి.సి లో ఉద్యోగం చేస్తూ మరణించిన. వారి వారసులకు 22 మందికి సచివాలయాలకు కేటాయిస్తూ కారుణ్య నియామక ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి జారీ చేశారు. 22 మంది లో 10 మందిని వెల్ఫేర్ అసిస్టెంట్లు గాను, మిగిలిన వారిని పంచాయతి కార్యదర్శు లుగా, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గా నియమించారు. ఈ ఉత్తర్వులను డి.ఆర్.ఓ గణపతి రావు గురువారం తన ఛాంబర్ లో అభ్యర్థులకు అందజేశారు.

## జాతీయ స్థాయి వర్క్ షాప్ లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**విజయనగరం:** మండల, జిల్లా స్థాయి అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనపై కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ ( జనవరి 5,6 తేదీల్లో) గురు, శుక్రవారాల్లో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి కార్యశాలకు జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరయ్యారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని డా.బి.ఆర్.అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో ఈ రెండు రోజుల వర్క్ షాప్ జరుగుతోంది. మండలాలు, జిల్లాల అభివృద్ధికి ప్రాజెక్టు ఆధారిత అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన అనే అంశంపై రెండు రోజులపాటు వివిధ రంగాల నిపుణులు పాల్గొని పలు అంశాలపై చర్చిస్తారు. మన రాష్ట్రం తరపున జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సహా పలువురు జిల్లాపరిషత్ చైర్మన్లు ఈ వర్క్షాప్కు హాజరయ్యారు. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సహాయమంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్, కార్యదర్శి సునీల్ కుమార్, సంయుక్త కార్యదర్శి అలోక్ ప్రేమ్ నాగర్ తదితరులు ప్రారంభోపన్యాసం చేశారు. పంచాయతీరాజ్ రంగంలోని పలువురు నిపుణులు, పలువురు కేంద్ర ప్రభుత్వ శాఖల అధికారులు ఈ కార్యశాలలో ప్రసంగించనున్నారు. జిల్లా, మండల అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలోదేశంలోని పలు ప్రాంతాలకు చెందిన సంస్థలు తమ అనుభవాలను తెలుపుతూ ఈ కార్యశాలలో ప్రసంగించనున్నారు. ఈ వర్క్ షాప్లో జిల్లా పరిషత్ ఇన్ చార్జి సి.ఇ.ఓ. కె.రాజ్ కుమార్ కూడా పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్పై అవగాహనా సదస్సు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో విద్యార్థులకు బుధవారం కళాశాల ప్రాంగణంలో వ్యకిత్వ వికాసం , కెరీర్ గైడెన్స్ పై అవగాహనా సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ప్రముఖ అంతర్జాతీయ ఉపన్యాసకుడు వి. వి. సన్యాసి రావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. వి. వి. సన్యాసి రావు మాట్లాడుతూ లక్ష్య సాధన యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులను ఉద్దేశిస్తూ ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం నిర్దేశించుకుని దానికోసం వారు ఒక ప్రణాళిక రూపొందించుకుని దాని కోసం కష్టపడాలి అని తెలియజేసారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా నరసింహం మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే లక్ష్య సాధన పై దృష్టి సారించడం ద్వారా జీవితం లో అత్యున్నత స్థాయి కి చేరుకోవచ్చు అని తెలిపారు.

డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యార్థులను ఉద్దేశిస్తూ లక్ష్య సాధనకు వయసు తో పని లేదు అని తెలుపుతూ సన్యాసి రావు 75 సంవత్సరాల వయసు లో కూడా ఉత్సాహంగా భావి తారలను తీర్చి దిద్దడానికి ఆయన తన కృషి ని వివరించారు. సదస్సు ముగింపు దశ లో కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ చల్లా నరసింహం వి. వి. సన్యాసి రావుని సన్మానించి జ్ఞాపిక ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ట్రెనింగ్ , ప్లేస్మెంట్ అధికారి వై. హేమంత్ కుమార్, కెరీర్ గైడెన్స్ కన్వీనర్ పి.వి.మురళి, విభాగ అధిపతులు, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్లు, అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖ ఫిలిం ఫెస్టివల్ లో ఉత్తమ చిత్రం గా వాడే వీడు ఉత్తమ దర్శకుడుగా డాక్టర్ కోరుకొండ గోపికృష్ణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇండియన్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ విశాఖ ఫిలిం ఫెస్టివల్ సైయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ చిత్రంగా ఇటీవలే విడుదలై అఖండ విజయం సాధించిన వాడే వీడు చిత్రం ఎంపికయింది.... స్థానిక సీతారామరాజు విజ్ఞాన ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఈ ఈ కార్యక్రమములో,,, చిత్ర దర్శకుడు డాక్టర్ కోరుకొండ గోపికృష్ణకు బెస్ట్ డైరెక్టర్ అవార్డును, దర్శకనిర్మాత లైన్స్ సాయి వెంకట్,, చేతుల మీదుగా అందజేశారు.. ఈ చిత్రంలో నటించిన బాబుదేవ్... మరియు జశోదాలకు తమ తమ నటనలకు అభినందించి.. పుష్పగుచాలు అందించారు..

శివకుమార్ రవి ' వెన్నెల హీరో హీరోయిన్లుగా బ్రహ్మానందరెడ్డి నిర్మాతగా జూన్లో విడుదలైన ఈ చిత్రం అఖండ విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో దర్శకుడు గోపికృష్ణ మాట్లాడుతూ,, యూనిట్ శ్రమకు లభించిన ఫలితమని,, తను దర్శకులుగా ఇంకా రెండు సినిమాలు సెట్స్ పై ఉన్నాయని. అని అన్నారు, సినీ నటుడు బాబు దేవ్ మాట్లాడుతూ .... తాను నటించిన సినిమాకు, ఆచిత్ర దర్శకునికి, అవార్డు రావడం ఆనందదాయకమని, నిర్వాహకులకు కళాభివందనాలున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వి ఎఫ్ ఎక్స్ శ్యామ్. మలయాళ కన్నడ మరాఠీ మరికొన్ని తెలుగు చిత్రాలకు అవార్డులు అందజేశారు.




## జీవోను రద్దు చేయాలని టీడిపి నాయకులు నిరసన



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ విడుదల చేసిన జీవో నెంబరు 1 -2023 ను వెతిరేకస్తూ విశాఖ తూర్పునియోజకవర్గం 12 వ వార్డు, పెదగదిలి కూడలి లో గల డాక్టర్. బి. అర్ అంబేత్కర్ విగ్రహం వద్ద 12 వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, 9వ వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో జీవో కాపీలను రద్దు చేయాలనీ డాక్టర్. బి అర్అంబేత్కర్ విగ్రహానికి కి వినతిపత్రం సమర్పించారు. ప్రాంగణంలో జీవో కాపీ లను తాగాలబెట్టారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ జీవో కేవలం నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న ఇదేం ఖర్మ మన రాష్టానికి వస్తున్నా ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక ఈ కార్యక్రమన్ని ఎలాగైనా విఫలం చేయాలనే ఆలోచనతో నారా లోకేష్ బాబు సంకల్పించిన యువగళం పేరుతొ నిర్వహించాలనుకున్న పాదయాత్ర ను అడ్డుకోవాలని ఈ చీకటి జీవో లు ఇచ్చారని మాట్లాడారు. కానీ ఈ జీవోలకు పోలీస్ యాక్ట్ 30 లకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు భయపడేది లేదని మా నాయకుడు విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వనికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని మా నారా చంద్రబాబు నాయుడు లోకేష్ వెంట నడుస్తామని పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమం లో విశాఖ ఆర్గనెగింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, 12 వ వార్డు ప్రెసిడెంట్ గాడి సత్యం, ఒమ్మి రాజు, దువ్వి తాతారావు, తూర్పు నియోజకవర్గ ఐటీడీపి ఇంచార్జ్ బాదరు బాలరాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా గవరపాలెం కొబ్బరి తోటలో ఏర్పాటుచేసిన శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవమునకు విచ్చేసిన అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణమును తిలకించి స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్న శ్రీ సీతారామ ఆచార్యులు గారి దీవెనలు అందుకున్నారు తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దాడి రత్నాకర్ గారిని సాదరంగా ఆహ్వానించి సాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు 81 కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు 81 ఇంచార్జ్ కొణతాల భాస్కరరావు, మళ్ళ రాజా, కర్రి శివుడు పీలా శ్యామ్, యల్లపు శ్రీనివాస్ పి. ఎస్. కే. నాయుడు, విల్లూరి ప్రసాద్, దొడ్డి రమణ, పాలిమేర శివ అప్పరావు మల్ల రామచంద్రరావు, కోటిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ మోహన్ రెడ్డిని తమ కుమారుని వివాహానికి ఆహ్వానించిన ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విజయవాడ తాడేపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు బి డాక్టర్ బివి సత్యవతి, డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 28న విశాఖపట్నం పోర్టు సాగరమాల కన్వెన్షన్ సెంటర్ లో జరగనున్న తమ కుమారుడు డాక్టర్ యశ్వంత్ వివాహానికి విచ్చేసి ఆశీర్వదించవలసినదిగా కోరుకుంటూ మొట్టమొదటి వివాహ ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రి గన్మోహన్ రెడ్డి కి అందజేశారు.

## రాజమండ్రిలో రాజేష్ పై జరిగిన దాడినీ నిరసిస్తూ మాకినీడి శేషకుమారి మద్దతు

**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** రాజమండ్రిలో మహాసేన అధినేత సరిపేల్ల రాజేష్ పై జరిగిన దాడికి జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి మాకినీడి శేషు కుమారి నిరసిస్తూ వారికి మద్దతు తెలియజేశారు. దాడి జరిగిన విషయం తెలిసిన వెంటనే ఆమె రాజేష్ కి ఫోన్ కాల్ ద్వారా దాడికి సంబంధించిన విషయాలు తెలుసుకుని ధైర్యం చెప్పారు. పర్సనల్ శేషు కుమారి విదేశీ పర్యటనలో ఉండటం వల్ల పిఠాపురం నియోజవర్గం నాయకులను సరిపెల్ల రాజేష్ గారిని పరామర్శించి వారికి ధైర్యం నింపాలని ఆదేశించారు. ఈరోజు శేషు కుమారి ఆదేశానుసారం పిఠాపురం నియోజకవర్గం రాజేష్ గారి ఇంటికి వెళ్లి దాడికి సంబంధించిన విషయాలు అడిగి తెలుసుకుని వారికి మద్దతుగా నిలిచి ధైర్యం నింపడం జరిగింది. ఈ సందర్భంగా పిఠాపురం నాయకులు మాట్లాడుతూ రాజేష్ మీద జరిగిన సంఘటన చాలా బాధాకరమైన విషయమని జనసేన కుటుంబం మీకు అండగా ఉంటుందని జనసైనికులు అందరూ కలిసి మీకు రక్షణ సైన్యం ల ఏర్పడి మిమ్మల్ని కాపాడుకుంటామని ధైర్యాన్ని కోల్పోవద్దని మీలాంటి నాయకుడు చాలా అవసరం అని రాక్షస పరిపాలనలో జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు తెలిసే విధంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించి చూపిస్తున్న మీలాంటి వాళ్ళ గొంతును ఆపడానికి చూస్తున్న ఈ దుష్టశక్తులు 420 రాజకీయ పాలనకు త్వరలోనే బుద్ధి చెప్పి తరిమి కొట్టే రోజులు ఉన్నాయని మహాసేనకు జనసేన మద్దతుగా ఉంటుందని తెలియజేసి వారినీ సాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు మండల ప్రెసిడెంట్ అమరాది వల్లి రామకృష్ణ, యు కొత్తపల్లి మండల ప్రెసిడెంట్ పట్టా శివ, వార్డు నెంబర్ గొల్లపల్లి గంగ,మరియు జనసేన నాయకులు గోపు సురేష్, ఎంపీటీసీ అభ్యర్థి రాపంశెట్టి, కన్యాకరావు, మాదేపల్లి పద్మరాజు, గారపాటి శివ కొండారావు, దాసం కొండబాబు, కట్ట బంగారు రాజు, కాళ్ల రాజు, కంద సోమరాజు, రౌతు శివ బాబు, మెరుగు ఇజ్రాయిల్,గొల్లపల్లి శ్రీనివాసరావు, గొల్లపల్లి నరసింహ, గొల్లపల్లి గంగాధర్ రావు, బస్వా నాగు, గల్లా వీర కృష్ణ, బాస్వా సూరిబాబు, కాళ్ల రాజు, కట్ట బంగార్రాజు, పట్టా యాహన్, చెక్క ప్రసాద్, మాత్స రాజు, జన సైనికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488